


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 18 సెప్టెంబర్ 2025

పేజీలు - 08


# సాగదు..పక్కా

పక్కాగృహాల నిర్మాణ లక్ష్యసాధనలో అధికారులు పాట్లు

నేటికి 40వేల గృహాలే పూర్తి?

మార్చి-2026లోపు పూర్తి చేస్తామంటున్న అధికారులు

అదనపు సాయం ప్రకటించినా ముందుకు రాని లబ్దిదారులు

బిల్లులు పొంది ఇళ్ళు కట్టనివారికి నోటీసులు..

అసంపూర్తిగా నిలిచి పోయిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని గృహనిర్మాణశాఖ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.



కడప బ్యూరో- మేజర్‌న్యూస్

కడప జిల్లాలో పక్కా గృహాల నిర్మాణం ఆగిపోయినట్లు కనిపిస్తోంది. ఎన్ని గడువులు లక్ష్యాలు నిర్దేశించుకున్నా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం రూ.1.80 లక్షలు సరిపోకపోవడం, నిర్మాణ ప్రాంతంలో సరైన మౌలిక వసతులు లేకపోవటమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం ఇటీవల అదనపు ఆర్థిక సాయాన్ని ప్రకటించినా పెద్దగా స్పందన లేదు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం (పీఎంఏవై) కింద 1,05,867 గృహాలు మంజూరు అయితే నేటికీ 15,127 ఇళ్ల నిర్మాణమే ప్రారంభం కాలేదని తెలుస్తోంది. రెండేళ్ళ గడిచిపోయినా కేవలం 40వేల ఇల్లు మాత్రమే పూర్తయినట్లు అధికారిక లెక్కలను బట్టి తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కొత్త ఇళ్ళను మంజూరు చేయకుండా పాత వాటిని పూర్తి చేసేందుకు 2026 మార్చి వరకు గడువు విధించింది.

2లో..



## త్వరలో పీఎంఏవై-అర్బన్ 2.0 ప్రారంభం..

ఇదే సమయంలో కేంద్రం తాజాగా ప్రారంభించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై-అర్బన్) 2.0 పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. రాష్ట్రంలో కొత్తగా మంజూరు చేసే ఇళ్లకు యూనిట్ వ్యయాన్ని రూ.2.50 లక్షలకు పెంచారు. ఇందులో కేంద్ర రాయితీ వాటా గతంలో మాదిరిగానే రూ.1.50 లక్షలు కాగా.. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద మరో లక్ష రూపాయలు జత చేసింది. దీనికి అదనంగా ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులకు 90 రోజులకు రూ.39 వేల కన్వర్జెన్స్ నిధులు జమ కానున్నాయి. దీంతో దాదాపుగా లబ్దిదారులకు రూ.2.90 లక్షల వరకు ప్రభుత్వ రాయితీగా లభించనుంది.

### మహిళల ఆరోగ్యపరిరక్షణకే

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



మైదుకూరు మేజర్‌న్యూస్ : స్థానిక వనిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం"స్వస్త్ నారీ సశక్త్ పరివార్" కార్యక్రమాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం నేడు ప్రారంభమై అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను గురించి వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇండికేటర్స్ బోర్డును ఎమ్మెల్యే నిశితంగా పరిశీలించారు. రక్తపోటు (బ్లడ్ ప్రెషర్), మధుమేహం (డైబెట్స్), నోటి క్యాన్సర్ (ఓరల్ కాన్సర్), రొమ్ము క్యాన్సర్ (బ్రెచ్ కాన్సర్), గర్భాశయ క్యాన్సర్ (సర్వాకల్ కాన్సర్) వంటి వ్యాధుల స్క్రీనింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా, ..మిగతా 2వపేజీలో

### ఘనంగా విశ్వకర్మ

# జయంతి వేడుకలు

**పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు**



2లో

### అరటి రైతుల

# కన్నీటి కష్టాలు

**పట్టణాల్లో రూ.25కే అరటి గెల అమ్మకాలు**

లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలో అరటికీ గిట్టుబాటు ధర లేక రైతు మిగతా 2వపేజీలో






## గ్రోమోర్ సెంటర్ ద్వారా సజావుగా యూరియా పంపిణీ



చెన్నూరు మేజర్‌న్యూస్: మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ ద్వారా బుధవారం 9 టన్నులు 200 బస్తాల యూరియాను మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో గ్రోమోర్ సిబ్బంది సజావుగా రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రైతులు సాగు చేసిన భూమి పాసుబుక్కుల ఆధారంగా వారి అవసరం మేరకు యూరియా కోసం ముందస్తుగానే టోకెన్ల జారీ చేసి రైతులకు ఇబ్బంది లేకుండా పంపిణీ చేపట్టారు.రైతులు ఎకరాకు 100 కేజీల యూరియాను మూడు దఫాలుగా వాడితే సరిపోతుందని,అంతకంటే ఎక్కువ వాడడం ద్వారా చీడపీడలు ఎక్కువై సాగు ఖర్చులు కూడా పెరుగుతాయని సూచించారు.రైతులందరూ కూడా పంట నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.గ్రోమోర్ సెంటర్ మేనేజర్ ఆనంద్ రైతులకు ఇబ్బంది లేకుండా క్యూ పద్ధతిలో కుర్చీలు వేసి పంపిణీ సజావుగా నిర్వహించారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** కులవృత్తి గొప్పదనాన్ని, వైభవాన్ని, ప్రభావాన్ని, జీవనాధారాన్ని పెంపొందించడమే.. సాంకేతికతకు మూలపురుషుడైన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ప్రధాన ఉద్దేశ్యం అని.. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు తోపాటు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డా. శ్రీనివాసా చారి, ఎస్డీసి వెంకటపతి, ఎస్సి కార్పోరేషన్ ఈడీ, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, బీసీ వెల్ఫేర్ అధికారి అంజల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా.. ప్రవచనకారులు దేవశిల్పి విశ్వకర్మను ప్రస్తావించడం.. సమంజసమైనదన్నారు. పురాణ సాహిత్యంలో దేవతల శిల్పాచార్యుడు అష్టవసువులలోని ప్రభాసుడు. యోగశిద్ధి దంపతుల కుమారుడైన విశ్వకర్మ.. స్వర్గ, నరక, వైకుంఠ, అమరావతి, ద్వారక, లంకా పట్టణం వంటి నగరాలను దేవతలకు వజ్రాయుధము వంటి ఆయుధాలను నిర్మించినట్లు ప్రస్తావించడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు.. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టి కర్తగా పేరు గాంచిన విశ్వకర్మ భగవానుని జన్మదినాన్ని ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న "విశ్వకర్మ జయంతి" గా జరుపుకోవడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ముందుగా శ్రీ విరాట్ విశ్వకర్మ, గాయత్రి దేవి చిత్రపటానికి ముఖ్య అతిధులు.. పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, బీసీ సంక్షేమ శాఖఅధికారులు, పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాలి

### ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించా లని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసిల్దార్ అరవింద్ కిషోర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో మృత్యువాత పడితే పెద్దదిక్కుగా ఉన్న కార్మికులు కుటుంబం రోడ్డున పడుతోంది వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టిన ఇవేవీ కార్మిక కుటుంబాలకు భరోసా ఇవ్వ లేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అసంఘటిత రం గంలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య సుమారు రెండు కోట్ల మంది ఉన్నా రని కార్మికులు పని ప్రదేశాలలో నిత్యం ఎక్కడ ఒకచోట ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని అన్నారు. కార్మికుల కుటుంబాలు కుటుంబ పెద్దన కోల్పోయిన భార్యాబిడ్డల పరిస్థితి కుటుంబ పోషణ భారమై దుర్భర జీవితాలను గడుపుతున్న కుటుంబాలకు ప్రభుత్వం చంద్రన్న భీమా ద్వారా పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారికి పది లక్షలు, అనారోగ్యాలతో మృతి చెందిన వారికి నాలుగు లక్షల పరిహారం అందించి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాశింపీర, ఆళ్లగడ్డ సురేష్, రామాంజనేయులు, శ్రీనివాసులు, బాబయ్య, హుస్సేన్ ,మహేష్ ,గుర్రప్ప, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ రెడ్డి, రమణారెడ్డి, హుస్సేన్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సాగదు..పక్కా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ నాణ్యమైన ఇళ్లు కట్టిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత వైసీపీ ప్రభుత్వం పేదల ఇళ్ల యూనిట్ వ్యయాన్ని రూ.1.80 లక్షలకు కుదించడంతో ఆ ఐదేళ్లూ పేదల ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ముందుకు సాగలేదు. పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయింది. దీంతో గత ప్రభుత్వం హయాంలో అసంపూర్తిగా నిలిచి పోయిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని గృహనిర్మాణశాఖ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలో పక్కా గృహాల నిర్మాణం సాగు..తూనే ఉంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం (పీఎంఏవై) కింద జిల్లాకు 1,05,867 గృహాలు మంజూరై రెండేళ్లు గడిచిపోయినా కేవలం 39,468 ఇల్లు మాత్రమే పూర్తయినట్లు అధికారిక నివేదిక ప్రకారం తెలుస్తోంది. నేటికీ 15,127 ఇళ్ల నిర్మాణమే ప్రారంభం కాలేదని తెలుస్తోంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే పీఎంఏవై ఇళ్ల నిర్మాణం ఎంత మందకొడిగా సాగుతోందో ఊహించవచ్చు. అయితే ప్రభుత్వం 2026 మార్చి వరకు గడువు విధించడంతో అసంపూర్తి నిర్మాణాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో పీఎంఏవై కింద అర్బన్, రూరల్ ప్రాంతాల్లో కలిపి 1,05,867 ఇల్లు మంజూరయ్యాయి. ఇందులో అర్బన్ ప్రాంతాలకు 1,02,770 ఇల్లు, రూరల్ ప్రాంతాలకు 3,097 ఇల్లు కేటాయించారు. వీటి నిర్మాణం మొదట్లో వేగంగానే ప్రారంభమైనా తరువాత పూర్తిగా మందగించింది. అప్పట్లో సిమెంట్, స్టీల్ ధరలు అధికంగా ఉండటం, ఇళ్ళ నిర్మాణ ప్రాంతంలో విద్యుత్ వంటి మౌలిక వసతులు లేకపోవడంతో లబ్దిదారులు వెనకడుగు వేశారు. ఫలితంగా నేటికీ 15,127 గృహాల నిర్మాణమే ప్రారంభం కాలేదని స్పష్టంగా తెలుస్తోంది. ప్రస్తుత అధికారిక గణాంకాలను చూస్తే.. బద్వేల్ నియోజక వర్గానికి 11,593 గృహాలు మంజూరు కాగా 5348 ఇల్లు మాత్రమే పూర్తయినట్లు తెలుస్తోంది. మిగిలినవన్నీ బిలోబేస్మెంట్, బేస్మెంట్, రూపలెవెల్, రూఫ్ కాస్ట్ దశల్లో ఉన్నాయి. మైదుకూరు నియోజకవర్గానికి 8,589 గృహాలు మంజూరు కాగా అందులో 4,809 పూర్తికాగా, ప్రొద్దుటూరు నియోజకవర్గానికి 21,569 ఇల్లు కేటాయించగా కేవలం 3,231 ఇల్లు, జమ్మలమడుగు నియోజకవర్గానికి 10,125 గృహాలు మంజూరు కాగా వాటిలో 5,117 ఇళ్లు పూర్తయినట్లు తెలుస్తోంది. పులివెందుల నియోజకవర్గానికి 19,872 గృహాలు మంజూరు కాగా అందులో 7,080 ఇల్లు పూర్తయ్యాయి. కమలాపురం నియోజక వర్గంలో 5,105 ఇల్లు మంజూరు చేయగా 3,016 గృహాలు, కడప నియోజకవర్గానికి 23,868 గృహాలు మంజూరుచేయగా అందులో 6,610 పూర్తయినట్లు సమాచారం. రాజంపేట నియోజకవర్గంలోని సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు 2,049 గృహాలు మంజూరు చేయగా వాటిలో 1,160 గృహాలు పూర్తయినట్లు చెబుతున్నారు. ఇలా అర్బన్ ప్రాంతాల్లో 36,371 ఇళ్లు పూర్తయినట్లు తెలుస్తోంది. ఇక రూరల్ ప్రాంతాలకు సంబంధించి 3,097 గృహాలు మంజూరు కాగా వాటిలో కేవలం 219 మాత్రమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన గృహాలన్నీ వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. అయితే వాస్తవిక నిర్మాణాలకు అధికారులు చెబుతున్న లెక్కలకు కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

**అదనపు సాయం అయినా..**

పీఎంఏవై కింద మంజూరైన ఇళ్లను 2025 మార్చినెలాఖరుకు పూర్తిచేయాల్సి ఉంది. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయించేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే వంద రోజుల గృహ నిర్మాణాల ప్రణాళికను ప్రకటించింది. జిల్లాలో 10వేల గృహ నిర్మాణాలు పూర్తి చేయించాలని నిర్ణయించారు. కానీ ఆశించిన ఫలితం కనిపించలేదు. అనేక కారణాలతో ఇళ్ల నిర్మాణానికి లబ్దిదారులు పెద్దగా సుముఖంగా లేరు. దీంతో అధికారులకు లక్ష్యాలు పూర్తి చేయడం తలకు మించిన భారంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్దిదారులకు అదనపు రూ.లక్ష సాయం ప్రకటించింది. రూఫ్‌లెవెల్, రూఫ్‌కాస్ట్ దశల్లో ఉన్న ఇళ్ళకు అదనపు సాయం వర్తింపచేశారు. కానీ లబ్దిదారులు ఆశించిన స్థాయిలో ముందుకు రాలేదు.

**త్వరలో పీఎంఏవై-అర్బన్ 2.0 ప్రారంభం..**

ఇదే సమయంలో కేంద్రం తాజాగా ప్రారంభించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై-అర్బన్) 2.0 పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. రాష్ట్రంలో కొత్తగా మంజూరు చేసే ఇళ్లకు యూనిట్ వ్యయాన్ని రూ.2.50 లక్షలకు పెంచారు. ఇందులో కేంద్ర రాయితీ వాటా గతంలో మాదిరిగానే రూ.1.50 లక్షలు కాగా.. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద మరో లక్ష రూపాయలు జత చేసింది. దీనికి అదనంగా ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులకు 90 రోజులకు రూ.39 వేల కన్వర్జెన్స్ నిధులు జమ కానున్నాయి. దీంతో దాదాపుగా లబ్దిదారులకు రూ.2.90 లక్షల వరకు ప్రభుత్వ రాయితీగా లభించనుంది. ఇంటిని పూర్తి చేయడానికి ఇంకా అవసరమయ్యే నిధులను లబ్దిదారులు భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో పీఎంఏవై-అర్బన్ 2.0 అమలుకు రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. దీంతో కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై 2.0 పథకం కింద రాష్ట్రానికి తొలివిడతగా 40,410 ఇళ్లు మంజూరు మంజూరు చేసింది. మొత్తం రూ.1010.25 కోట్లతో ఈ ప్రాజెక్టు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2029 నాటికి రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ నాణ్యమైన పక్కా ఇల్లు కట్టించి ఇచ్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

## వైభవంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర కర్ణాటక విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నందు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెరువుపల్లి ప్రతా పచారి అధ్యక్షతన, అలాగే శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి వారి విశ్వబ్రా హ్మణ వయో యువజన సంఘం వారి ఆధ్వర్యంలో గాయత్రి సమేత శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం పతాక ఆవిష్కరణ ,బిందెతీర్థం, సామూహిక కుం కుమార్చన, హెూమములు, మహా అన్నదాన కార్యక్రమం, నిర్వహించారు. రాత్రికి శ్రీ విశ్వకర్మ భగవానుని పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారికి మహిళలు కొబ్బరికాయ కర్పూరం అందజేశారు . భక్తులకు మహా ప్రసాదాన్ని పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బా రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి, విశ్వ బ్రాహ్మణులు, మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యపరిరక్షణకే స్వస్త్ నారీ సశక్త్ పరివార్

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డాక్టర్ వి మల్లేష్, డాక్టర్ జె.వి శ్రీకాంత్, డాక్టర్ తేజ్దీప్ వర్మతో పాటు పలువురు స్పెషలిస్టు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అరటి రైతుల కన్నీటి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)



కుదేలవుతున్నాడు. ప్రతి గ్రామంలో నూ ఫస్ట్ అరటి పంట రేటు ఐదు రూపాయల నుండి ఆరు రూపాయల వరకు నడుస్తుంది. అరటికాయలు డజన్ 40, మరియు 50 అమ్ముతున్న వ్యాపారస్తులు రైతు ఒక సంవత్సరం పొడవునా కష్టపడి పండించే అరటి పండ్లు పొద్దున లేస్తే ప్రతి ఒక్కరూ అరటిపండు తింటారు. వ్యాపారస్తులు డజన్ 40, మరియు 50 అమ్ముతూ ఉంటారు. కానీ రైతు మాత్రం అరటికి మాత్రం గిట్టుబాటు ధర లేదు. రైతులు తమ సొంత ట్రాక్టర్ లో అరటి గెలలు 25 రూపాయలకు అమ్ముతున్న పరిస్థితి రైతు తన సొంత ట్రాక్టర్లో అరటి గెలలు ఎత్తుకొని వ్యాపారస్తులు డజను 40 అమ్ముకుంటూ రైతు మాత్రం అరటి గెలలో అరటి కాయలు120 నుండి180 కాయలు ఉంటాయి. ఇలా అమ్మితే రైతుకు ఏమాత్రం గిట్టదు కానీ తోటలో అరటి కాయలు మాగుతుంటే చూడలేక ఇలా అమ్మితే ఏదో కొంత డబ్బులు వస్తుందని రైతు ఆలోచన

అరటి కాయలు అడిగే నాధుడే లేదు అంటున్న రైతులు

రెండో పంట మరియు మూడో పంట వ్యాపారస్తులు అడగక చెట్లతోనే మాగే పరిస్థితి వచ్చింది. ఇలా జరిగితే అరటి పంటకు లక్షలు లక్షలు పెట్టుబడులు పెట్టి ఈరోజు ఇలా రేటు పడిపోతే ఆ రైతు భార్య బిడ్డలను ఎలా పోషించుకోవాలి, పిల్లలకు స్కూలు ఫీజు ఎలా కొట్టాలి, ఇంట్లో ఎవరికైనా ఆరోగ్యం బాగా లేదంటే హాస్పిటల్ ఫీజులు ఎలా ఎలా కట్టాలి, రైతు నైట్ నిద్రపోతే నిద్ర పట్టదు, ఉదయాన లేస్తే ఇంటి ముందుకు అప్పులవాడు వస్తాడనే భయం, ఇలా రైతులు భయభ్రాంతులకు గురై రైతు పురుగులమందు తాగి చనిపోవడం, గాని ఉరి వేసుకుని చనిపోవడం కానీ, లేదా భార్యాబిడ్డలను వదిలి పిచ్చి పట్టి తిరగడం గాని, జరుగుతుంది. ఇది ఇలా జరుగుతే జరగబోయే రెండు మూడు నెలల్లో రైతుల పరిస్థితి ఇలానే ఉంటుంది. అందువలన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతుల కష్టాలు తెలిసేలా చేయాలని రైతులు వాపోతున్నారు.

## అంతరిక్ష పరిశోధనలు దేశాభివృద్ధికి పునాది

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర



వేంపల్లె, మేజర్‌న్యూస్: అంతరిక్ష పరిశోధనలు దేశాభివృద్ధికి పునాది అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. బుధవారం ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతరిక్ష విప్లవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ సాంకేతిక పట్ల, అభివృద్ధి, వీటి వల్ల కలిగే ప్రయోజనాలపై యువత అవగాహన కలిగిండాలన్నారు. అలాగే భౌతికశాస్త్ర విభాగధిపతి డా.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యభట్టు నుండి గగనయాన్ వరకు దేశ అంతరిక్ష ప్రస్థా నం, ప్రాచీన జ్ఞానం నుంచి అనంతమైన అవకాశాల వరకు ఉన్న విజయా లను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాప కుడు శ్రీకాంత్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించుకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం -జేఏసీ నాయకులు



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: విద్యుత్ ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు అన్నారు. బుధవారం డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపీపీలో జేఏసీ నాయ కుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సమస్యలపై కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేకసార్లు యాజమాన్యాలతో పలు దఫాలు చర్చలు జరిపిన ఇప్పటివరకు ఒక సమస్య కూడా కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. విద్యుత్ సంస్థల నిర్వాహకులు బాధ్యతలు విస్మరించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో పెండింగ్లో ఉన్న డి ఏ లను వెం టనే విడుదల చేయాలని 1999 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యో గులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అందరికీ హెల్త్ కార్డులు, ఔట్సోర్సింగ్ కార్మికులకు డైరెక్ట్ పేమెంట్ తో పాటు సమాన పనికి వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం ఆలస్యం చేస్తే పరిస్థితులు మరింత తీవ్రమవుతాయని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జేఏసీ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

ప్రధాన అర్చకుడు సుబ్బరాయుడు స్వామి



బద్వేల్, మేజర్‌న్యూస్ : భక్తిశ్రద్ధలతో శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ప్రధాన అర్చకుడు సుబ్బరాయుడు స్వామి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈరోజు బద్వేలు పట్టణంలోని శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమం నం దు శ్రీ సుబ్బరాయుడు స్వాములవారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రత్యేక అలంకరించి ఉత్సవాలను జయప్ర దం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. స్వామివారి జయంతి ఉత్స వాలను తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం స్వామిని దర్శిం చుకుని భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వారికి పూజ కార్యక్రమాలు అనంతరం ప్రసాదాలు అందజే శారు. ఈ జయంతి కార్యక్రమంలో ఈశ్వరి దేవి కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ప్రారంభమైన.. స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్

### మెగా మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే - 231 మందికి వైద్య సేవలు
### అక్టోబర్ 2 వరకు అభియాన్ - మహిళల ఆరోగ్యంపై కేంద్ర-రాష్ట్రల ప్రత్యేక దృష్టి





వల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కింద బుధవారం ఉదయం వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమాన్ని కమలాపు రం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డల ఆరోగ్యమే దేశ భవిష్యత్‌కు పునాది, మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేపట్టిన ఈ అభియాన్ దేశవ్యాప్తంగా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఈ అభియాన్ చేపట్టారని తెలిపారు, రక్తహీనత, పోషణ లోపాలు, క్యాన్సర్ లాంటి వ్యాధులపై ముందస్తు పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు అనివార్యమయ్యాయి, ఈ మెగా క్యాంపుల ద్వారా గ్రామీణ మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే గొప్ప ప్రయోజనం కలిగిందని అన్నారు, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వాల ధ్యేయం అని తెలిపారు, ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డా. నాగరాజు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. ఉమామహేశ్వర కుమార్ హాజరయ్యారు, ఈ సందర్భంగా డా. నాగరాజు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు అభియాన్ కొనసాగనుంది, ఇందులో భాగంగా మహిళలకు అన్ని రకాల స్క్రీనింగ్, పోషణ, ఆరోగ్య సలహాలు, ప్రభుత్వ పథకాల సమాచారం అందిస్తాం అన్నారు, వల్లూరు వైద్యాధికారి డా ప్రసన్న లక్ష్మి, డా ఫణీంద్ర సమర్థవంతంగా చేపట్టినా క్యాంపులో మొత్తం 231 మందికి వైద్య సేవలు అందించారు, అందులో ఈఎన్టీ, కంటి, బీపీ, షుగర్, దంత పరీక్షలు, అలాగే స్తన, నోటి, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణీ స్త్రీల యాంటినేటల్ చెకప్, అనీమియా, క్షయ వ్యాధి, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్, టెలిమెడిసిన్ సౌకర్యం వంటి సేవలు అందుబాటులో ఉన్నయని తెలిపారు, ఈ సందర్భంగా డా.ఉమామహేశ్వర కుమార్ మాట్లాడుతూ మహిళలు, గర్భిణులు, పిల్లలు తప్పనిసరిగా వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవాలి, ఇది భవిష్యత్ ఆరోగ్యానికి కీలకం అని చెప్పారు, అలాగే క్యాంప్‌లో కిశోర్ బాలికలకు రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన, తల్లి-శిశు రక్షణ కార్డుల జారీ, పోషణ ట్రాకర్‌లో లబ్దిదారుల నమోదు, ఆహారపు ప్యాకెట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, ఐసిడిఎస్ సిడిపిఓ, ఖాజా మొహియుద్దీన్ (ఎపిటి డెర్మటాలజిస్ట్), మునిరెడ్డి (సిహెచ్ఓ), డెమో భారతి, వెంగళ్ రెడ్డి డిప్యై, సుధాకర్ (హెచ్ ఈ ఓ), మురళి (సబ్ యూనిట్ అధికారి), మమత, సుధాకర్ (సూపర్ వైజర్లు), ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, రామ సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, పుత్త ఈశ్వర్ రెడ్డి, దర్బ వెంకట సుబ్బరాయుడు, కొప్పల చిట్టిబాబు, మద్దూరి సురేష్, రాజేష్, రామచంద్రారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, హరికృష్ణ, ఫైర్ శివారెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, అబ్దుల్ రసూల్, మండల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించడం కోసమే విలేజ్ విజిట్ ( గ్రామదర్శిని) ప్రోగ్రాం

### - రైతుల భూములు, ఆన్లైన్ సమస్యలు పరిష్కారం - తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్: రైతులు సమస్యలను పరిష్కరించడం కోసం విలేజ్ విజిట్ (గ్రామదర్శిని) ప్రోగ్రామ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ సంజీవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇడమడక, కానగూడూరు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ భూములు ఆన్లైన్, వన్ బి అడంగల్ రాకపోవడం, వంటి సమస్యలను పరిష్కరించబడునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు, ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మంగళవారం నుంచి శుక్రవారం వరకు రెవెన్యూ గ్రామాలకు వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. 18 వతేది నేడు జిల్లెల్ల గ్రామం నందు, 19 వ తేది పెద్దజొన్నవరం గ్రామం, 23 వ తేది నేలటూరు గ్రామం, 24 వ తేది మాచనపల్లె, 25 వ తేది బల్లక్కీవారిపల్లె, 26వ తేదీ అన్నవు శాస్త్రపల్లి , అక్టోబర్ 3వ తేదీ దువ్వూరు గ్రామం, అక్టోబర్ 7వ తేదీ నీలాపురం గ్రామం,8వ తేదీ దాసరి పల్లె గ్రామం, 9వ తేదీ మదిరేపల్లి గ్రామం, 10వ తేదీ టీ. చల్లబసాయిపల్లె గ్రామం,14వ తేది చిన్నసింగన పల్లె గ్రామం, 15 వ తేది గొల్లపల్లి గ్రామం, 16 వ తేది మనేరాంపల్లి గ్రామం, 17వ తేది రాజుపాలెం,21 వ తేది రామచంద్రాపురం,22 వ తేది గుడిపాడు గ్రామం, అక్టోబర్ 23వ తేదీ చింతకుంట గ్రామాలలో గ్రామదర్శిని గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సంజీవరెడ్డి తెలిపారు. కావున రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భూ రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కరీముల్లా , మండల సర్వేయర్ మదన మోహన్ రెడ్డి,వీఆర్వోలు, హరి,గ్రామసర్వేలు, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు

## ఘనంగా విశ్వకర్మ జయంతి



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: విశ్వకర్మ జయంతి వేడుకలను ఆర్టీపీపీలో బుధవారం యూనియన్ రీజినల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చౌటపల్లి రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ దినోత్సవం నేషనల్ కార్మిక దినోత్సవం గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్ర మంలో ఏపీ జెన్కో సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, కార్యాలయ సెక్రటరీ బాలాజీ, ఏపీ జెన్కో వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీస్ రాజారెడ్డి సుబ్బారావు హరినాథ్ వీరారెడ్డి వసుదేవు డు నాగేశ్వరరావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వేములూరు వంతెనను సందర్శించిన బద్వేల్ ఆర్డీఓ



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం వేములూరు గ్రామంలోని వంతెన పైకి సోమశిల ముంపు జలాలు రోజురోజుకీ నీరు పెరుగుతుండడంతో ఎన్నో ఏళ్ల నుండి వేములూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చా లా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు మూడు అడుగుల పైన నీటిలో వంతెన పై ప్రమాదమని తెలిసినా కూడా ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు మాడపూరు కమలకూరు దారి గుండా బయనపల్లె చుట్టూ తిరిగి మండల హెడ్ క్వార్టర్కు పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని దాదాపు 40 కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావాల్సిన దుస్థితి ఏర్పడుతోందని అధిక చార్జీలు రవాణా సమయం ఎక్కువ పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇటీవల వరుసగా పత్రికల లో కథనాలు ప్రచురితం కావడంతో బుధవారం బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ అట్లూరు ఎమ్మా ర్వో సుబ్బలక్ష్మమ్మతో కలిసి వేములూరు వంతెనను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వంతెన సమస్య, ప్రజలు పడే ఇబ్బందులను పై అధికారులకు తెలియజేస్తామని ప్రజలెవరూ వంతెన పై రాకపోకలు సాగించవద్దని వర్షాలు మొదలవుతున్నాయని వంతెన పై నీరు ఎక్కువ ఉండటం వల్ల రాకపోకలు కొనసాగిస్తే ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని వంతెన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో అట్లూరు ఎమ్మార్వో సుబ్బలక్ష్మమ్మ, వేములూరు విఆర్ఓ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు

# పోలుగారిపల్లె గ్రామ ప్రజలు అసౌకర్యాల్లో మునిగిపోతున్నారు

## స్పందించని అధికారులు ప్రజల మొరఆలకించే వారెవరు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లా, చింతకొమ్మదిన్నె మండలం, మండలంలోని పోలుగారిపల్లె గ్రామ ప్రజలు గత కొంతకాలంగా ప్రాథమిక సౌకర్యాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారి, కాలువలు చెత్తతో నిండి మురుగు నిల్వై దుర్వాసనలు వ్యాపిస్తున్నాయి. వర్షాల సమయంలో మురుగు రోడ్లపైకి వచ్చి ప్రవహించడం వల్ల ప్రజలు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.చెత్త బండ్లు గత కొన్ని నెలలుగా గ్రామానికి రాకపోవడం వల్ల, ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం ప్రారంభించారు. దీని కారణంగా గ్రామం మొత్తం చెత్తకుప్పలతో నిండి, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఎదురవుతోంది. గ్రామస్తులు పలుమార్లు కార్పొరేషన్ అధికారులను ఆశ్రయించినప్పటికీ, వారు పట్టించుకోకపోవడం ఆవేదన కలిగిస్తోంది. ఇక రెండేళ్లుగా వీధి లైట్లు లేకపోవడం మరో ముఖ్యమైన సమస్య. రాత్రివేళలలో గ్రామంలో వెలుగుల్లేని కారణంగా మహిళలు, వృద్ధులు భయాందోళనలో జీవిస్తున్నారు. ఇక్కడకు వస్తున్న లైన్మెన్ కు ఏదైనా సమస్య చెప్తే చూస్తాం లే అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నాడు ఇంకా మాట్లాడుతే మీరు కరెంట్ బిల్లులు చెల్లించడం లేదంటూ మాట్లాడుతున్నాడని వాపోతున్నారు. "పన్నులు చెల్లిస్తున్నా, సదుపాయాలు రావడం లేదు. పోలుగారిపల్లె ప్రజలు మేము కార్పొరేషన్ పరిధిలో ఉన్నామా లేక మండల పరిధిలో ఉన్నామా అనే విషయమై కూడా స్పష్టత లేదు," అని గ్రామస్థులు వాపోతున్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు, పేరుకు కార్పొరేషన్ పరిధిలో ఉన్నాం. కానీ అధికారులు ఒక్కసారి మా గ్రామం వైపు తొంగి చూడడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.లిఇలాంటి పరిస్థితుల్లో మేము ఎలా జీవించగలము- శ్రీరామ్ స్థానికులు. అధికారులు ఎవరైనా స్పందించి డ్రైనేజీ, చెత్త సమస్యలు, వీధి లైట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఇది పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉంది," అని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలు తీర్చడమే నా కర్తవ్యం

## టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ లో బీటెక్ రవిలి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వెంటనే పరిష్కారం చూపించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహించారు. వాటిలో భాగంగా ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు వంటి అంశాలను బీటెక్ రవి కి వివరించారు. అనంతరం బీటెక్ రవి ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వాటిని ఓర్పుతో విని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్‌కు హాజరైన స్థానిక ప్రజలు బీటెక్ రవి స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఔషధాల భద్రత వారోత్సవాలు ఘనంగా ప్రారంభం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** ఊటుకూరు రామిరెడ్డి ఫార్మసీ కళాశాలలో 5వ ఔషధాల భద్రత పర్యవేక్షణ వారోత్సవాలు సెప్టెంబర్ 17 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నెల్సన్ కుమార్ మరియు ఫార్మా డి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో తొలి రోజు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రిమ్స్ వైస్ ప్రిన్సిపల్ డా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరపు థీమ్: "రోగుల జాగ్రత్త %-% మనం రిపోర్ట్ చేసే అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్స్" అనితెలిపారు. ఫార్మసీ విద్యార్థులు వైద్యులు మరియు రోగుల మధ్య వారధిగా నిలవాలని సూచించారు.రిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్స్ ని ఎలా గుర్తించాలో, ఎలా రిపోర్ట్ చేయాలో వివరించారు. రిమ్స్‌లోని పార్మకోవిజిలెన్స్ విభాగం ద్వారా ఈ సమాచారం కేంద్ర ప్రభుత్వానికి చేరుస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫార్మా డి డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ రాజారాం ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని రాధాకృష్ణ నగర్ యు.పి.హెచ్.సి. నందు శుక్రవారం "స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమం ప్రారంభమైంది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్టేట్ ప్రోగ్రాం నోడల్ అధికారి డాక్టర్ పెంచలయ్య,రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామ గిడ్డయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ కె. నాగరాజు లు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ శిబిరమునందు వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరములను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ శిబిరమునందు గర్భవతులకు, మహిళలకు, పిల్లలకు స్పెషలిస్ట్ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించారు.వ్యాధి నిరోధక టీకాలు, వైద్యుల సూచన మేరకు మందుల పంపిణీ చేశారు. ప్రజలు స్వచ్ఛంధంగా రక్తదానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమము నందు డి.పి.ఎమ్.ఓ. డాక్టర్ ఏ. శశి భూషణ్ రెడ్డి, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ ఎం. వి. చంద్రారెడ్డి, డి.సి.హెచ్.ఎస్. హిమదేవి, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ బాలా ఆంజనేయులు, వైద్యాధికారి డాక్టర్ సుమధుర, డా. రమేష్ మున్సిపల్ కార్పొరేషన్ వైద్యాధికారి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జేబు కొట్టేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్

– పండుగ వేళ ప్రయాణికులకు షాక్ – ప్రైవేటు ట్రావెల్స్ టిక్కెట్ల ధరలు నాలుగింతలు పెంపు – ఆర్టీఏ అధికారుల ఎక్కడ? – కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసులురెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పండగ వేళ ప్రైవేటు ట్రావెల్స్ ప్రయాణ చార్జీలను అమాంతం పెంచేస్తున్నారు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ డిమాండ్ దృష్ట్యా ఈ అవకాశాన్ని ప్రైవేటు ట్రావెల్స్ సొమ్ము చేసుకుంటున్నాయి.వివిధ ప్రాంతాలకు వెళ్లే వారి జేబు గుల్ల చేస్తూ ప్రైవేటు బస్సులు టిక్కెట్ల ధరలు అమాంతం పెంచేశాయని కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసులు రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ముఖంగా తెలియజేస్తూ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు తిప్పుతున్నా ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. అధిక ధరలకు టిక్కెట్లు విక్రయిస్తూ ప్రయాణికులను దోచేస్తున్నారు. పండగ సమీపించే కొద్దీ టికెట్ ధరలను మరింతగా పెంచుతూ పోతున్నారు. సాధారణ రోజుల్లో వసూలు చేసే దానికన్నా మూడింతలు అధికంగా వసూలు చేస్తున్నారు. మరి కొన్ని ప్రైవేటు ట్రావెల్స్ నాలుగు రెట్లు ధరలు పెంచడంపై ప్రయాణికులు మండిపడుతున్నారు. పెద్ద పండగ కావడంతో సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం స్వస్థలాలకు వస్తుంటారు. ఈ క్రమంలో వ్యయ ప్రయాసలకోర్చి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రైవేటు ట్రావెల్స్ టిక్కెట్ల దందా, ఇతర ఉల్లంఘనలపై ఆర్టీఏ అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నా, అదనపు సీట్లు, కాంట్రాక్ట్ క్యారేజీ పర్మిట్లు తీసుకుని స్టేజ్ క్యారేజీలుగా తిరుగుతున్నా పట్టించుకునే వారే లేరని ఆరోపిస్తున్నారు. ప్రైవేటు ట్రావెల్స్ నిబంధనల అతిక్రమణలపై ప్రభుత్వం కఠినంగా ఉంటేనే ప్రయాణికులకు ప్రయోజనం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ శ్రీనివాసులు తెలిపారు

# మైదుకూరు పట్టణంలోని టి వి ఎస్ ఎంపాఠశాల గుర్తింపు రద్దు చేసి యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలో ఉన్న టి వి ఎస్ ఎం స్కూల్ కరస్పాండెంట్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థినిలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం జరిగింది.కావున కరస్పాండెంట్ పై చర్యలు తీసుకొని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని , భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం కడప డి ఈ ఓ ఆఫీస్ నందు జిల్లా డి ఈ ఓ షంశుద్దీన్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు ఎద్దు రాహుల్, వీరపోగు రవి.

### ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

మైదుకూరు పట్టణంలోని టీవీఎస్ ఎం స్కూల్ కరస్పాండెంట్ వెంకేశ్వర్లు విద్యార్థిని పట్ల ఆసభ్యకరంగా ప్రవర్తించడం జరిగింది.స్కూల్ కరస్పాండెంట్ విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించవలసింది పోయి స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ఇలాంటి వారి వల్ల విద్యా వ్యవస్థకు నాశనం అవుతుంది, గతంలో కూడా కరస్పాండెంట్ ఇలాగే మహిళలు,విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం లైంగికంగా వేధించడం వంటివి జరగాయి ఇంకా గతంలో కూడా చాలా ఆరోపణలు ఉన్నాయి, కాబట్టి స్కూల్ కరస్పాండెంట్ ను కఠినంగా శిక్షించాలని,అలాగే అక్కడ చదువుతున్న విద్యార్థినులకు కనీస భద్రత కూడా లేదు కావున అక్కడ



చదువుతున్న విద్యార్థులకు కనీస భద్రత కల్పించాలని, అదేవిధంగా స్కూల్లో కనీస మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి కనపడుతుంది కావున మళ్లీ ఇలాంటి జరగకుండా స్కూల్ పై కట్టిన చర్యలు తీసుకొని, వెంటనే టి వి ఎస్ ఎం స్కూల్ యొక్క గుర్తింపు రద్దు చేయాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) కోరుతున్నాం లేని పక్షంలో నియోజవర్గం అలాగే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్న,ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజ శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మండలంలోని వైద్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని వారికి పరిసరాల పరిశుభ్రత పై మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి చైతన్య పరచాలని, ఆయా గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అనారోగ్యానికి గురైన ప్రజలకు సరి అయిన వైద్యాన్ని అందించాలని పెండ్లిమర్రి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా జిల్లా, మరియుమండల వైద్యాధికారులను కోరారు..

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** భారతీయ పురాణాల్లో 'దేవ శిల్పి' గా వర్ణించబడే విశ్వకర్మ మహర్షి విశిష్ట స్థానం కలిగిన ఋషి అని, సమాజానికి కృషి, నైపుణ్యం, సాంకేతికత, ఆవిష్కరణలకు ప్రతీక గా నిలిచారని జిల్లా అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదనపు ఎస్.పి(పరిపాలన) కె. ప్రకాష్ బాబు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, భాద్రపద శుక్ల తృతీయ(సెప్టెంబర్ నెల మధ్యలో వచ్చే రోజు) ను విశ్వకర్మ జయంతిని గా జరుపుకుంటారని, ఈ రోజున కార్మికులు, శిల్పులు, ఇంజనీర్లు, మెకానిక్ లు, సాంకేతిక రంగానికి సంబంధించిన వారు అందరూ విశ్వకర్మను తమ ప్రేరణగా భావించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. విశ్వకర్మ కేవలం దేవశిల్పి మాత్రమే కాదు సృష్టిలో ప్రతి రూపానికి ఒక రూపకర్త, ఆవిష్కర్త ఉన్నాడనే భావనకు ప్రతీక అన్నారు. శిల్ప శాస్త్రం, వాస్తు శాస్త్రం, యంత్ర విద్యలకు ఆద్యుడన్నారు. అందువల్ల శిల్పకారులు, వాస్తు శిల్పులు ఆయన్ను తమ ఆరాధ్య దేవుడిగా భావిస్తారని అదనపు ఎస్.పి తెలిపారు,అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య మాట్లాడుతూ విశ్వకర్మ మహర్షి దేవతల కోసం స్వర్గ లోకం, ద్వారకా నగరం, ఇంద్రప్రస్థ వంటి



అద్భుతమైన నిర్మాణాలను సృష్టించారన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో విశ్వకర్మ మహర్షి సిద్ధాంతాలు, సృజనాత్మకత, పట్టుదల, శ్రమించే తత్వాన్ని అలవరచుకుంటే ఎంత కష్టమైన పనినైనా తేలికగా సాధించవచ్చని తెలియచెప్పే విశ్వకర్మ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, టైటస్, సోమశేఖర్ నాయక్ , ఆర్.ఎస్.ఐ లు, పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన

### స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము



**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సందర్భంగా బుధవారం పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహనా మరియు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అలాగే టీబీ మరియు హేపాటేటిస్ గురించి అలాగే క్యాన్సర్ పరీక్ష లు అలాగే క్యాన్సర్ పై అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జడ్పీటీసీ లత రెడ్డి ఈ కార్యక్రమం లో హాజరు అయ్యారు.ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సొసైటీ పోస్టర్లను డాక్టర్లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్:బాలాజీ సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య ఐ.సి.టి.సి. కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య సీడీ యస్ ప్రాజెక్టు మేనేజర్ వల్లి ఆశ వర్కర్ లు ఏఎన్ఎం అనురాధ లు అంగన్వాడీ కార్యకర్తలు టీవీ భాగ్య లక్ష్మి వైద్య సిబ్బంది, సిడిఎస్ సిబ్బంధి పాల్గొన్నారు.

# నేడు శ్రీకృష్ణ రాయబారం "పడక సీను" ప్రదర్శన

### క్లబ్ చైర్మన్ మందల మురళి కృష్ణ



**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** కళాకారుడు మందల విజయ కుమార్ జ్ఞాప కార్థం గురువారం రాత్రి 8:30 గంటలకు సాయిపేట లో కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో కొన్ని కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని ఆ క్లబ్ చైర్మన్ మందల మురళి కృష్ణ తెలిపారు. బుధవారం రాజీవ్ కల్చరల్ క్లబ్ లో ఆయన విలేకరుల తో మాట్లా డారు.ప్రదర్శనల్లో బాగంగా ముందుగా శ్రీకృష్ణ రాయబారం నాటకంలోని "పడక సీను"చింతా మణి నాటకం లోని 'ఉంగరాల సీను, భవానీ సీను ,"సత్య హరిశ్చంద్ర" పూర్తి నాటకం ప్రదర్శింపబడుతుందని చెప్పారు. ఇందులో అనుభవం గల గొప్ప కళాకారులు పాల్గొంటారని చెప్పారు.కావున కళాకారు లు,కళాభిమానులు, తిలకించి నాటక ప్రదర్శన ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాటకాల గురువు ఎడవల్లి రామలింగం, కళాకారులు, దాసరి సుధాకర్,వి. ప్రకాశం, ఎం.వెంకట సుబ్బయ్య, ప్రకాశం,శర్మ, బాల చెన్నయ్య, నర్సింహ్మలు తదితరులు పాల్గొన్నారు

# అనాధలకు అండగా మేమున్నామంటూన్న.

### వివేకానంద ఫౌండేషన్ సంస్థ బృందం



**కలసపాడు మేజర్‌న్యూస్ కాశినాయన :** ఎవ్వరూ లేని ఒక అనాథ వృద్ధురాలికి మేమున్నామంటూ మానవత్వం చాటుకున్నారు వివేకానంద ఫౌండేషన్ సంస్థ బృందం.. వివరాలిలా వున్నాయి. నంద్యాల జిల్లా కానాల మండలం హైస్కూల్ కొట్టాల గ్రామానికి చెందిన నర్సమ్మ (90) కి నా అనేవారు ఎవరూ లేక.. వయసు మీద పడటంతో ఆమె మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమంలో చేరింది.. బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడంతో సంస్థ ప్రతినిధులు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు చెము డూరి వీరాస్వామి, సుంకెవెంకటేశ్వర్లు, చిన్ని సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# నిత్య కృషివలుడు నరేంద్ర మోడీ

### మొక్కలు నాటి, వృద్ధులకు అన్నదానం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రపంచ దేశాల్లో భారత్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా, దేశాన్ని విశ్వగురువుగా ఖ్యాతి తెస్తున్న ప్రధాని మోడీ, నిత్య కృషి వలుడని బిజెపి అధికార ప్రతినిధి గాలిహరిప్రసాద్ కొనియాడారు. పిఎం మోడీ జన్మదినం సందర్భంగా స్థానిక అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో వృధ్ధులకు అన్నదానం ఏర్పాటుతో పాటు మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోడీ అనేక సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టారని, అంత్యోదయ స్ఫూర్తితో వీటిని అమలు చేస్తున్నారన్నారు. సామాన్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ తగ్గించారన్నారు. అలాగే అపరిస్కృతమైన వివిధ సమస్యలను పరిష్కారించారని, అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ శక్తి సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారన్నారు. బిజెపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, దొంతుసుమన్, సునీల్, చంద్ర, రవి, శివకృష్ణ, జనసేన నాయకులు హరీష్, శ్యామ్, దేవా తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 03 వరకు దసరా ఉత్సవాలు

### – ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు

### శరన్నవరాత్రుల పుస్తకావిష్కరణ చేసిన సభ్యులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల కేంద్రంలోని శ్రీ వాసవి మరకత కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు శరన్నవరాత్రులు పుస్తకావిష్కరణ చేశారు.బుధవారం స్థానిక అమ్మవారి శాలలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు అధ్యక్షతన దసరా ఉత్సవాల సందర్భంగా పుస్తకా విష్కరణ చేశారు. సెప్టెంబర్ 22 వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేది వరకు శరన్నవరాత్రులు ఉత్సవాలు జరుగుతున్నట్లు ఆర్యవైశ్య అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు తెలిపారు.. మండలంలోని అన్ని గ్రామాలలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో పాటు, ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహ మూర్తి శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు లింగం పట్టాభి రామయ్య, వివి స్వామి, వైస్ ప్రెసిడెంట్ యాదాల రామకృష్ణ, సెక్రటరీ దేవతి రాము, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 8వ రాష్ట్రీయ పోషణమాసోత్సవ కార్యక్రమం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** 8వ రాష్ట్రీయ పోషణ మాసం 17 సెప్టెంబర్ – 16అక్టోబర్ 20258వరాష్ట్రీయపోషణమాసోత్సవ కార్యక్రమం పులివెందుల మండలం లోని బాకరాపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు పులివెందుల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వి. సునీత, మున్సిపల్ కమిషనర్ రాముడుఆధ్వర్యంలోబుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పులివెందుల ఉప్పరపాలక చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ రాముడు వారి చేతుల మీదుగా 6నెలలు నిండిన పిల్లలకు చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం విజయవంతం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వి సునీత మేడం మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళలు, శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది గా పేర్కొంటూ, స్థూలకాయం నివారణకు చక్కెర మరియు నూనె వినియోగం తగ్గించాలని, శిశు మరియు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు, ఐ వై సి ఎఫ్ పద్ధతులు, పోషణ మరియు సంరక్షణ లో పురుషుల భాగస్వామ్యం ను ప్రోత్సహించాలని, స్థానికానికి మద్దతు –గ్రామీణ శక్తి కి మార్గం, పోషణ కు బలమైన పునాది అని వివరణ తెలుపడమే కాకుండా సమన్వయ చర్యలు మరియు డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణ కు



బలమైన అడుగు అని సీడీపీఓ వి.సునీత మేడం తమరి అమూల్యమైన సలహాలు ప్రజలకు తెలియజేయడమే కాకుండా ఈ కార్యక్రమం నందు 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన వేడుక విజయ వంతం గా జరపడమైనది. ఈ కార్యక్రమం నందు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ బి. రాజ్యలక్ష్మి, బి. హేమలత, అంగన్వాడీ కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు..

# అన్ని దానముల కన్నా రక్తదానం గొప్పది,

## బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి,

**చాపాడు మేజర్‌న్యూస్ :** అన్నిదానాల కన్న రక్తదానం చాలా గొప్పదని బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి అన్నారు. చాపాడు మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా బుధవారం పసుపుల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రక్తందానం చేయడం వలన మారేంతో మంది ప్రాణాలను నిలబెట్టగలగుతారని.రక్త దానం చేసేందుకు దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనియమని అన్నారు.సరైన సమయానికి రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు చాలా ఉన్నాయని అలాంటి మీరు రక్తం ఇవ్వడం వలన అలాంటి వారి ప్రాణాలను నిలబెట్టగలిగిన వారవుతారని తెలిపారు. రోడ్డు ప్రమాదము జరిగిన సమయంలో మొదటి గంటలో రక్తం ఇవ్వగలిగితే చాలావరకు ప్రాణాలను కాపాడవచ్చునని పేర్కొన్నారు. భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, లింగాంధీన్నే చిన్న గోపాల్ రెడ్డి, బొగ్గుల చంద్ర శేఖర్ రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి,జనార్ధన్నా రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సుబ్బారామిరెడ్డి, శ్రీకాంత్,హృశీ కేశవ్ రెడ్డి,నాగయ్య తదితరులు రక్తం దానం చేసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, భీరం విద్య సంస్థల



అధినేత భీరం సుబ్బారెడ్డి, యువమోర్చ జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, చాపాడు బీజేపీ మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల చంద్ర శేఖర్ రెడ్డి, బీజేపీ చాపాడు మండల అధ్యక్షులు లింగాంధీన్నే చిన్న గోపాల్ రెడ్డి,బీజేపీ మండల ఉపాధ్యక్షులు బి. చంద్ర ఓబుళరెడ్డి, సమరత సేవా ఫౌండేషన్ చాపాడు మండల కన్వినర్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించండి

### ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సభా భవనంలో మండల అధ్యక్షులు కానాల జయచంద్రారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్రమశిక్షణతో ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు ఆ శాఖలో ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిగా పూర్తి చేయాలని శాఖ అధికారులకు తెలిపారు. ముందుగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ మంచినీటి సమస్య మండలంలో ప్రస్తుతం లేదని, వేసవి కాలంలో దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి మాట్లాడుతూ అన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాలలో పారిశుద్ధం, పరిసర పరిశుభ్రత, అంటు వ్యాధులు, వంటి సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేకుండా చూస్తామని తెలిపారు. ప్రతి రైతు సేవ కేంద్రాల ద్వారా యూరియానుపంపిణీ చేస్తామని ఏవో తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్,హౌసింగ్ ఏడి, మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, ఉపాధి హామీ ఎపిడి సుబ్బారెడ్డి, ఏపీవో లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య, ఉద్యాన శాఖ అధికారి రామకృష్ణ, వెలుగు సిసి అమర్నాథ్ రెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ రమణారెడ్డి, విద్యుత్ శాఖ నరేందర్ రెడ్డి, వారి శాఖల గురించి సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో హరికృష్ణ, పరిపాలన అధికారి గోసుల వీరారెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మా సాగర్ లో 11 టిఎంసి ల నీరు చేరిక



**బ్రహ్మంగారి మఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండలం లోని బ్రహ్మ సాగర్ లో 11 టిఎంసి లు నీరు చేరి నిండుకుండలా ఉంది. శ్రీశైలం ప్రాజెక్ట్ నుండి కృష్ణా జలాలు కడప జిల్లా మైదుకూరు నియోజక వర్గం, బ్రహ్మంగారి మఠం మండలం లోని బ్రహ్మ సాగర్ కు నీరు నింపాలనే ఉద్దేశముతో, వ్యవసాయ నీరు వదలగా ఇప్పటికే 11 టి ఎం సి ల నీరు చేరింది, వర్షాలు ఎక్కువగా ఉండటం వలన 15 టి ఎం సి ల వరకు నీరు చేరే అవకాశం ఉంది బ్రహ్మ సాగర్ లో నిండుగా నీరు ఉండటం వలన బ్రహ్మంగారి మఠం మండలం,పోరుమామిళ్ళ, కాసినాయన మండలాలకే కాకుండా, బద్వేల్ మండలంలోని రైతుల పంట పొలాలకు ఎటువంటి ఇబ్బందీ ఉండదు, అలాగే బద్వేల్ ప్రజలకు త్రాగునీరు కూడా పుష్కలంగా అందుబాటులో ఉంటుంది.

## రాష్ట్రీయ పోషకాహార మాసోత్సవం

### అంగన్వాడీ కేంద్రాలలో నెలరోజుల నిర్వహణ..
### అంగన్వాడి సూపర్వైజర్ కల్పన.



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారము ఏ విధంగా తీసుకోవాలి, అలాగే పిల్లలకు ఆహార అలవాట్లు ఏ విధంగా చేయాలి అని తెలుపుతూ , మండలంలోని చెర్లోపల్లి అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కల్పన మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు ఎనిమిదవ రాష్ట్రీయ పోషకాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. కార్యక్రమంలో అంగన్వాడీ పాల్గొన్నారు..

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తునట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వల్లూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెన్నూరు విలేజ్ హెల్త్ సెంటర్ బుధవారం ఆరోగ్య శిభిరం ప్రారంభించారు.ఈ నెల 25న ఆరోగ్య శిభిర కార్యక్రమాన్ని మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిపుణుల డాక్టర్స్ ఆధ్వర్యంలో మహిళలకు,కిశోర బాలికలకు ఈ ఆరోగ్య క్యాంపులో రక్తపోటు,చక్కెర, దంత పరీక్షలు,నోటి,స్తన,గర్భాశయ క్యాన్సర్ వ్యాధులకు స్క్రీనింగ్ చేసి ముందుగా గుర్తించడం,అనీమియా పరీక్ష,క్షయవ్యాధి,సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్,రక్తహీనత ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన కింద ప్రయోజనాల పంపిణీ,ఆయుష్మాన్ వయ వందన కార్డులు,చిన్నారులకు టీకా కార్యక్రమం మొదలగు పరీక్షలు చేయబడునని తెలిపారు.కార్యక్రమం ఆయా సచివాలయం పరిధిలోని విలేజ్ హెల్త్ సెంటర్లలో నిర్వహించినునట్లు తెలిపారు.కావున మహిళలు,గర్భిణులు,కిషోరి బాలికలు చిన్నారులు సహా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.విజయభాస్కర్ రెడ్డి,సర్పంచ్ వెంకటసుబ్బయ్య,హెల్త్ ఆఫీసర్ లక్ష్మీదేవి,హెల్త్ సూపర్ వైజర్లు సుబ్బరామయ్య,రెబకా, ఎంసిహెచ్ పి లు అహ్మద్ దివిజ,వనజ,నసీరున్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు గుర్రమ్మ నాగరత్నమ్మ,అంగన్వాడి టీచర్లు,సిహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం: ఏజి మెంబర్ బి.శారదా




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** వినియోగదారులకు మెరుగైన టెలికాం సేవలు అందించడమే ట్రాయ్ ప్రధాన లక్ష్యమని ట్రాయ్స్ ఏజి మెంబర్ బి.శారద అన్నారు.మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలోని కమ్యూనిటీ హాలులో టెలికాం పై వినియోగదారులకు ఏపిఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సు ఆమె మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అవాంచిత మొబైల్ కాల్స్ నియంత్రణ కోసము 1909 నెంబరును ట్రాయ్ సంస్థ వారు కేటాయించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని మై స్పీడ్ యాప్ ద్వారా నెట్వర్క్ సిస్టమును మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలియజేశారు.అలాగే ఒక నెంబర్ పై సరైన నెట్వర్క్ సేవలు అందకపోతే మరొక నెట్వర్క్ ఎలా మారాల్నో పోర్ట్ గురించి వివరించి పోర్ట్ ఏ విధంగా చేసుకోవాలో తెలిపారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసినటువంటి కడప కెనరా బ్యాంక్ ఎల్ఎఫ్ సి వీరప్రసాద్ మాట్లాడుతూ ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని వాట్సాపు లలో వచ్చే ఏపీకే ఫైల్స్ ఎవరు ఓపెన్ చేయొద్దన్నారు.ఏపీకె ఫైల్ ఓపెన్ చేస్తే కలిగే అనర్ధాలపై వివరించారు.కార్యక్రమంలో మహిళలు అడిగిన కొన్ని ప్రశ్నలకు సిఐజి శారద సమాధానాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు,మహిళల, చెన్నూరు విఐబిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ ప్రసాద్,వినియోగదారులు అంగన్వాడీ కార్యకర్తలు,వెలుగు సిబ్బంది,వెలుగు సీసీలు, విఓఏఎస్ పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మహిళల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకు అనుగుణంగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని టిడిపి నాయకుడు సైపుల్లా అన్నారు. బుధవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.పృధ్వీకుమార్ రెడ్డి పాల్గొని వైద్యం, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పిహెచ్సి డిహెచ్ఇఓ షఫిఉన్నిషా మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసిందని, మహిళలకు వివిధ రకాల స్క్రినింగ్ పరిక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, పోషణ అభియాన్, షుగర్, రక్తహీనత తదితర వాటిపై వైద్య పరీక్షలు, అవసరమైన వారికి తగిన వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత మాట్లాడుతూ ఊబకాయి నివారణ, చెక్కర నూనెలు వాడకం తగ్గించడం దృష్టి సారించాలని కోరారు. బాల్యదశ సంరక్షణ, పోషకాహారం, విద్యా, శిశువు, చిన్న పిల్లల ఆహారం, పోషణ తదితర వాటిపై అంగన్వాడీ కేంద్రాల్లో సేవలు లభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి, ఐసిడిఎస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పద్య పఠనంలో గౌరీ కి మొదటి స్థానం,



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం వనిపెంట మహాత్మా జ్యోతీబా ఫుల్ ఆంధ్ర ప్రదేశ్ బాక్వార్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ( గర్ల్స్) పాఠశాల నందు బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి తెలుగు దేశభక్తి పద్యపఠణం మరియు కవితాగానం కార్యక్రమంలో పాల్గొన్న 8వ తరగతి చదువుచున్న విద్యార్థిని విరమల్ల గౌరీ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో గెలుపొందారు. జిల్లాలో మూడు లాంగ్వేజ్ లలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో కూడా మొదటి స్థానంలో రావడం పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయురాలు వి.నిర్మల తెలిపారు. మొదటి స్థానం రావడం ఎంతో గర్వంగా ఉందని ఉపాధ్యాయులు, విద్యార్థులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళల ఆరోగ్యముగా జీవిస్తే సమాజానికి రక్షణ కవచం లాంటిది

## టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మహిళల ఆరోగ్యముగా జీవిస్తే సమాజానికి రక్షణ కవచం లాంటిది అని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి తెలిపారు.బద్వేల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి లో గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు కానుకగా స్వస్థ నారి స్వశక్తి పరి వార అభయం మహిళల ఆరోగ్యము కోసము తొట్టిగారిపల్లి మెగా వైద్య శిబిరము ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలోబద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవనీయులైన రితీష్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేసినారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గౌరవనీయులైన భారత దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి బర్త్ డే సందర్భంగా ఆరోగ్య సేవలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండవ తారీకు వరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము విలేజి హెల్త్ క్లినిక్ నందు మరియు గ్రామాల నందు నిర్వహించి క్యాన్సర్ కు సంబంధించిన ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉన్నదని వైద్యాధికారులకు తెలియజేయడమైనది ఈ కార్యక్రమం నంద నిపుణులైన డాక్టర్ల ద్వారా స్త్రీ వ్యాధి నిపుణులు,చిన్నపిల్లల వ్యాధి నిపుణులు జనరల్ మెడిసిన్ మరియు కంటి పరీక్షలు మొదలగు ఆరోగ్య సేవలు అందించి ప్రజల్లో రక్తహీనత పైన క్షయ వ్యాధి పైన చికిత్స గర్భిణి స్త్రీలు ప్రస్తుత పరీక్షలు మరియు చిన్నపిల్లల వ్యాధి నిరోధక టీకాలు నీ ఎన్టీఆర్ వైద్య పరీక్షలు మొదలగు కార్యక్రమాల పైన ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనదని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టికారులలో ఏర్పాటుచేసిన ప్రతిష్టాలను సందర్శించి సలహా సరైన సలహాలు సూచనలు మరియు ఆరోగ్య విద్య స్టాల్స్ మరియు పోషకాహార స్టాల్స్ నమోదు పీఎంజేవై కార్లు డౌన్లోడ్ చేయడం మరియు సంక్రమణ అసంకరణ వ్యాధులపై స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమం నందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు రామ సుబ్బారెడ్డి మరియు కూటమి ప్రజాప్రతినిధులు స్థానిక మండల తాసిల్దారు మండల ప్రజా పరిషత్ అధికారిని మున్సిపల్ కమిషనర్ మరియు అదన్నపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిబాబు, వైద్యాధికారులు డాక్టర్ జి రాజేష్ కుమార్ డాక్టర్ వి సుబ్బారెడ్డి సంజీవిని హాస్పిటల్ వెంకట సుమన్ డాక్టర్ సరస్వతి డాక్టర్ జె వినయ్ కుమార్ మరియు కంటి వైద్య నిపుణులు చిన్నపిల్ల వ్యాధులు నిపుణులు డాక్టర్ వెంకట సుమన్ శ్రీ వ్యాధిని పనులు మరియు తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు బద్వేల్ సబ్మిట్ ఆఫీసర్ అధికారి టి నరసింహా రెడ్డి పాల్గొని దోమల ద్వారా వచ్చు అంటు వ్యాధుల పైనఅవగాహన కల్పించడం అయినది డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభో ప్రసాద్,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య క్షయ వ్యాధి సూపర్వైజర్ ప్రసాద్ భారతి విలేజ్ హెల్త్ క్లినిక్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కీతక జనని వ్యాధులు నివారణ పాల్గొన్న సిబ్బంది అయినా జనార్దన్ రావు శ్రీరాములయ్య వెంకటసుబ్బయ్య ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఘనజీవామృతం

## మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం పెద్ద రంగాపురం గ్రామపంచాయతీలో రైతు పవన్ కుమార్ రెడ్డి కంది పొలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ కంది పంటలు తెగుళ్ళ పురుగుల యజమాన్యపు పద్ధతుల్లో మెలకుల గురించి రైతులకు అవగాహన కలిగించడం జరిగింది . మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు రామానుజులు చీని పంటకు సత్తవ కోసం ఘనజీవామృతం తయారీ డెమోగా చేయడం జరిగింది 100 కేజీల పేడ లో రెండు కిలోల నల్ల బెల్లం, రెండు కిలోల పప్పు దినుసులు పిండి, గుప్పెడు పుట్ట మట్టి లేదా గట్టు మట్టి తగినంత మూత్రం కలిపి నీడను వారం రోజులు ఆరబెట్టడం జరిగింది ఇది 6 నెలలు నిలువ ఉంటాది ఏ పంటకైనా పంట పెట్టే ముందు పెట్టిన తర్వాత మొక్కలు భూమి సారవంతం పెరిగి మంచి పంటలు పండించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖసిబ్బంది బీటీఎం రాజారెడ్డి, రమాదేవి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుభాన్ బి, మోడల్ మేకర్ యామిని లత, ,జయలత, ముని లక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రజలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సందర్బంగా ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమములో డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడువాపు వ్యాది వ్యాధులు వస్తాయి కావున ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ అలాగే కార్యక్రమములో కంటి పరీక్షలు,గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు,దంత పరీక్షలు,చిన్న పిల్లలకు పరీక్షలు,నిర్వహించారు అని డాక్టర్ బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమములో సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య, ఉప ఆరోగ్య విద్యాధికారి మల్లయ్య, ఐ.సి.టి.సి. కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సినియర్ అసిస్టెంట్ నరేష్ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మా ముఖ్య లక్ష్యం"

## రోడ్లకు భూమి పూజ చేసిన మారెడ్డి జోగిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మా ముఖ్య లక్ష్యంగా బీదనంచెర్ల నుంచి దంతలపల్లె, బీదనంచెర్ల నుంచి బోనాల రోడ్ల నిర్మాణానికి తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కట్టుబాటు వల్లే ఈ ప్రాంతానికి రహదారి వంటి కీలక సదుపాయాలు అందుతున్నాయి. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నాయకత్వంలో ఈ ప్రాంత ప్రజలకు అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మా ముఖ్య లక్ష్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీదనంచెర్ల టీడీపీ నాయకుడు రామిరెడ్డి ప్రకాష్ రెడ్డి, జమ్మలమడుగు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వైవీ నారాయణరెడ్డి, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము

## ముఖ్యఅతిథిగా జడ్పీటిసి మా రెడ్డి లతా రెడ్డి



**పులివెందుల రురల్ మేజర్‌న్యూస్ :** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో పులివెందుల జడ్పీటిసి మా రెడ్డి లత రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సందర్బంగా పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహనా మరియు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అలాగే టీబీ మరియు హేపాటేటిస్ గురించి అలాగే క్యాన్సర్ పరీక్ష లు అలాగే క్యాన్సర్ పై అవగాహనా కార్యక్రమంలో పులివెందుల జడ్పీటిసి మారెడ్డి లతా రెడ్డి పాల్గొని తల్లులకు డాక్టర్ సలహాలు అందించారు.ఈ కార్యక్రమములో చిన్నపిల్లల డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, దంత వైద్యరాలు భవ్యశ్రీ వైద్యాధికారి డాక్టర్:బాలాజీ సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య ఐ.సి.టి.సి. కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య సీడీ యస్ ప్రాజెక్టు మేనేజర్ వల్లి ఆశ వర్కర్ లు ఏ ఎన్ ఎమ్ లు అంగన్వాడీ కార్యకర్తలు టి బి భాగ్య లక్ష్మి వైద్య సిబ్బంది, సి డి ఎస్ సిబ్బంధి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ పోషకాహార మాసోత్సవం కార్యక్రమంలో ఆరోగ్య రక్షణే లక్ష్యం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ జయ కుమారి

**కమలాపురం మేజర్‌న్యూస్ :** గర్భవతులు బాలింతలు చిన్నారులు ఆరోగ్య రక్షణే లక్ష్యముగా రాష్ట్ర ప్రభుత్వం పోషణ మాసం నిర్వహిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయకుమారి తెలిపారు. బుధవారం స్థానిక 1వ సచివాలయ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భవతులు శ్రీమంతాలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం చిన్నారులకు అన్నప్రాసనాలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 16 వరకు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం నిర్వహిస్తున్నామన్నారు. గర్భవతులు, బాలింతల, చిన్నారులలో పోషకాహార లోపాన్ని నివారించేందుకే పోషణ మాసం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారాన్ని లబ్దదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భవతులు గర్భం దాల్చిన తర్వాత క్రమం తప్పకుండా వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు. అనంతరం గర్భవతులు బాలింతలు, చిన్నారులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో



అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సేవలో ఆనందం - రుచులలో ఐక్యం

### ప్రధాని మోదీ గారి పుట్టినరోజు సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల నందు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంలో విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంతో పాల్గొని, తాము సిద్ధం చేసిన రుచికరమైన వంటకాలను ప్రదర్శించారు. శాకాహారం, మాంసాహారం, సాంప్రదాయ వంటకాలు, స్వీట్స్ మరియు స్నాక్స్ పాఠశాల ఆవరణం మొత్తం రుచుల పండుగలా మారింది. ప్రతి వంటకం వెనుక ఉన్న విద్యార్థుల శ్రద్ధ, సృజనాత్మకత అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, పలువురు బీజేపీ కార్యకర్తలు హాజర య్యారు. విద్యార్థుల ప్రతిభను పరిశీలించి వారు హృదయపూర్వకంగా అభినం దించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి గారు ప్రధాని నరేంద్ర మోదీ గారు ప్రజా సేవకుడిగా దేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. విద్యార్థులు కూడా ఆయన జీవితంలో ఉన్న క్రమశిక్షణ, కృషి, దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలి. ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి అని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ నిజంగా ఒక రుచుల పండుగ మాత్రమే కాకుండా, సృజనాత్మకత, ఐక్యత, ఆనందాలకు ప్రతీకగా నిలిచింది.

# అధైర్య పడవద్దు, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్దాం

### ప్రజాదర్బార్లో ప్రజలతో మమేకమైన ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** అధైర్య పడ వద్దని ఆశాజనకంగా ఆత్మవి శ్వాసంతో ముందుకెళ్దామని ప్రజా దర్బార్‌లో భాగంగా ప్రజలతో ఎంపీ అవినాష్ రెడ్డి మమేకమయ్యారు. బుధవా రం పులివెందుల్లోని పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నందు ప్రజలు అందించినటువంటి వివిధ వివిధ వినతులను స్వీకరిస్తూ పలు సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశా రు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలను అభిమాన నాయకునికి తెలియజేశారు. వేముల మండల పరిధిలో పలువురు ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా పార్టీలో చేరగా వారిని ఎంపీ అవినాష్ రెడ్డి స్వాగతిస్తూ అధికార పార్టీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ పార్టీ అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజ లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఇన్ఛార్జ్ రితేష్ రెడ్డికి దసరా ఉత్సవాలకు ఆహ్వానించిన ఆర్యవైశ్య వర్ధక సంఘం సభ్యులు..!



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలో దేవి నవరాత్రుల ఉత్సవాల సంద ర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం సభ్యులు బుధవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు ఈనెల 22,వ తారీకు నుండి అంగరంగ వైభవంగా ప్రారంభంకానున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఈరోజు సాయంత్రం టిడిపి నియోజకవర్గంల ఇంచార్జ్ రితేష్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అనంతరం వారికి దసరా ఉత్సవాల పుస్తకాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్ధక సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నమ్మకమైన సంస్థ ప్రకాష్ ఆగ్రో - సంస్థ ప్రతినిధులు

### ప్రకాష్ ఆగ్రో వ్యవసాయ పనిముట్ల షోరూమ్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల రైతులకు నమ్మదగిన సంస్థ ప్రకాష్ ఆగ్రో సంస్థ అని సంస్థ ప్రతినిధులు గురు భాస్కర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మైదుకూరు రోడ్డులో డి మార్ట్ కు ఎదురుగా వారు నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ పనిముట్ల షోరూమ్ ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డితో కలిసి వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను వారు సందర్శించారు. కాగా ప్రకాష్ ఆగ్రో సంస్థ ప్రతినిధులు గురు భాస్కర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా తాము రైతులకు అవసరమైన పనిముట్లను అందిస్తూ వారి ఆదరాభిమానాలు చూరగొన్నామన్నారు. ప్రస్తుతం తమ సంస్థ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి శక్తిమాన్ ట్రాక్టర్ల షోరూం ప్రతినిధులు రవి మాథూర్, సందీప్ నాయర్ లు విచ్చేయడం ఆనందకరమన్నారు. తమ ప్రకాష్ ఆగ్రో సంస్థ గతంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి సూచనల మేరకు రొటవేటర్ పరికరాన్ని అందిబాటులోకి తెచ్చామని, నేడు అత్యంత విశ్వసనీయ పరికరంగా ఆదరాభిమానాలు చూరగొన్నదని వివరించారు. ప్రకాష్ ఆగ్రో సంస్థ రైతులకు నమ్మకమైన సంస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇ.వి. సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, ధనియాల రాఘవరెడ్డి, బచ్చల ప్రతాప్, కొర్రపాడు సుధాకర్ రెడ్డి, ప్రకాష్ ఆగ్రో కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నెలో ఘనంగా "స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కింద, చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. మహి ళలలో రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ లాంటి ఆరోగ్య సమస్యలపై సమగ్ర స్క్రీనింగ్ మహిళల ఆరోగ్య సంరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పన, శిశుమరణాలు తగ్గించేందుకు వ్యాధినిరోధక టీకాల అవశ్యకతపై అవగాహన వంటి ముఖ్య లక్ష్యాలతో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ శిబిరంలో ఆరోగ్యశాఖ, ఆయుష్, అంగన్వాడీ, ఆరోగ్యశ్రీ, జిల్లా అంధత్వ నివారణ సంఘం, ద్వితీయశ్రేణి వైద్య సేవ విభాగం, రిమ్స్ మరియు ఇతర అనుబంధ విభాగాలు భాగస్వామ్యంగా పనిచేశాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. నాగరాజు గారు, జిల్లా ఎపిడమియాలజిస్ట్ ఖాజా గారు, మరియు సహాయ మలేరియా అధికారి వెంకటరెడ్డి గారు పరిశీలించి శిబిర నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఆరోగ్య మంత్రిత్వ శాఖ మరియు మహిళా, శిశు అభివృ ద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్తంగా దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న బృహత్తర ఆరోగ్య అభియాన్ భాగంగా నిర్వహించబడింది. కార్యక్రమ తనిఖీ నిమిత్తం రాష్ట్ర స్థాయి నుండి విచ్చేసిన ప్రతినిధులు డా. పెంచలయ్య (కడప సూపర్ స్పెషాలిటీ వైద్యశాల) మరియు డా. సుప్రీత గారు ఆకస్మిక తనిఖీ చేసి రాష్ట్ర కార్యాలయానికి నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్టాటిస్టికల్ అధికారి రమేష్ రెడ్డి , ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. బాలాంజనేయులు , జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు రాఘవ గారు పాల్గొన్నారు. కడప రిమ్స్ నుండి వచ్చిన ఎనిమిది మంది స్పెషలిస్టుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సుమారు 243 మంది రోగులకు వైద్య సేవలు అందించబడినట్టు డా. రాఘవేంద్ర మరియు డా. సునీత తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని పది ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నుంచి వచ్చిన ఆరోగ్య అధికారులు, స్త్రీ మరియు పురుష ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కలిసి విజయవంతం చేశారు.

# ఆర్టీపీపీ దొంగల పై సమగ్ర విచారణ కరువు

## ఎస్పీఎఫ్ బలగాలున్నా సామాగ్రి తరలింపు
## నామమాత్రపు చర్యలు
## రాజకీయ నేతలు గుప్పెట్లో పరిశ్రమలు



**ఎర్రగుంట్ల మేనేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఇంటి దొంగలు పరిశ్రమ లోని పాత ఇనుమును దర్జాగా బయటకి తరలించి సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. ఈ పరిశ్రమ కేంద్ర బలగాల్లో ఒకటైన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) పహారాలో ఉంది. సీసీ కెమెరాల పర్య వేక్షణ ఉంది. అయినా గత సోమవారం ఓ ట్రాక్టర్ ద్వారా కొందరు వ్యక్తులు పరిశ్రమలోని పాత ఇనుమును ప్రధాన ద్వారం గుండానే బయటకి తరలిం చడం జరిగింది. పరిశ్రమకు చెందిన కొందరు కార్మికులు ట్రాక్టర్లు తరలిపో తున్న ఇనుము వ్యవహారాన్ని సెల్ ఫోన్ల ద్వారా ఫోటోలు తీయడంతో జంకిన దొంగలు సదురు ట్రాక్టర్‌ను పరిశ్రమ బయటే నిలిపేశారు. విషయం బయ టకి పొక్కడంతో ఆర్టీపీపీ అధికారుల్లో చలనం వచ్చింది. మంగళవారం ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావు పరిశ్రమ విజిలెన్స్, ఎస్పీఎఫ్, ఎస్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిశ్రమకు చెందిన పాత ఇనుమును కొందరు బయటకు తరలిస్తుండడం వెనక ఎస్పీఎఫ్‌కు చెందిన ముగ్గురు సిబ్బంది ప్రమే యం ఉన్నట్లు ఆధారాలు లభించడంతో సీఈ ముగ్గరిపై చర్యలకు సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకు పరిశ్రమ అధికారులు కలమల్ల పోలీసు లకు ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం. పరిశ్రమలోనే సామాగ్రిని బయట కు తరలిస్తున్న వ్యక్తులు ఎవరు, వారు కార్మికులేనా, ప్రస్తుతం ఎస్పీఎఫ్ ఆధీ నంలో ఉన్న ట్రాక్టర్ ఎవరిది, ఈ దందా ఎంతకాలం నుండి నడుస్తోంది, అస లు సూత్రధారులు ఎవరు వంటి అనేక ప్రశ్నలకు జవాబు లేదు. ఆర్టీపీపీ అధికారులు నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకునే ప్రయత్నాల్లో పడ్డారు. అర్టీపీపీ లో కూడా అధికార పార్టీ నేతల హావ నడుస్తోంది. ఫ్లయాస్ తరలింపు ద్వారా ప్రతినెల రూ. లక్షల ఆర్జిస్తున్న నేతలు ఇప్పుడు పరిశ్రమలోని పాత ఇనుము (స్క్రాఫ్) పై కన్నేశారు. ఇంకేముంది పరిశ్రమలోని కొందరు ఉద్యోగులు భద్రత బలగాల సిబ్బంది సహకారంతో దర్జాగా బయటకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాలన్నీ బహిరంగమే అయినప్పటికీ ప్రజాధనానికి రక్షణ కరవైంది. అధికారం సర్వం అన్నట్లుగా ప్రజల ఆస్తులు చోరీకి గురవుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# మతిస్థిమితం లేని మహిళా అదృశ్యం

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అనుమాన గుత్తి గ్రామానికి చెందిన దుద్దేల శ్యామల (42) అనే మతిస్థిమితం లేని మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ విశ్వనాథరెడ్డి బుధవారం తెలిపారు. హనుమన్న గుత్తి గ్రామానికి చెందిన దుద్దేల రమణారెడ్డి కుమార్తె శ్యామల మతిస్థిమితం సరిగా లేదు. శ్యామల మెడ వద్ద కాలిన గాయాలు అయినవి. ఈనెల 9వ తేదీ మధ్యాహ్నం నుంచి ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆమె కనిపించలేదు. చుట్టుపక్కల గ్రామాల్లో బంధువులు వెతికారు ఆమె ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# పారిశుధ్య కార్మికులు ఆరోగ్య విషయంలో నిర్లకం వహించరాదు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులి వెందుల మున్సిపల్ కార్యాలయంలో విధు లు నిర్వహిస్తున్న పారి శుద్ధ కార్మికులు ఆరో గ్య విషయాల పట్ల నిర్లక్ష్యం వహించరా దని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మున్సిపల్ కమిషనర్ రాముడులు పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవ- 2025 లో భాగంగా బుధవారం పులి వెందుల మున్సిపాలిటీ పరిధిలోని బాకరాపురం నందు గల అర్బన్ హెల్త్ సెంటర్ నందు మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. పారిశుధ్య కార్మికులు వారి ఆరోగ్య విషయంలో నిర్లకం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానంతో మరొకరి ప్రాణం నిలపవచ్చు

### ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రక్తదానం తో మరొకరి ప్రాణం నిలపవచ్చని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల అధినేత బిరం సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సభను ఉద్దేశిస్తూ జిల్లా అధ్యక్షులు యువతరం రాజకీయాల్లోకి రావడం వల్ల నిష్పక్షపాత వైఖరితో వ్యవహరించేటువంటి పాలన ఏర్పడుతుందని యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. మోడీ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం నందు పాల్గొనడం చాలా సంతోషంగా ఉం దని అరకట వేముల హరినారాయణ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళా శాల ఎన్ఎస్ఎస్ మరియు ఎన్జీసి విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల డైరెక్టర్ అరకట వేముల పృథ్వినారాయణ మొదటగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బిజెపి మహిళ మోర్చా కోశాధికారి సివి జయలక్ష్మి, జిల్లా సెక్రెటరీ జయలక్ష్మి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, ప్రొద్దుటూరు టౌన్ ప్రెసిడెంట్లు కిరణ్ కుమార్, నరేంద్ర, సీనియర్ నాయకు లు చలపతి, కంబగిరి మురళీధర్ రామ సుబ్బయ్య, ముత్యాల శ్రీశ్రీ ,పలువురు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీని పునరుద్ధరించాలి: కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని పునరు ద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష తెలిపారు. బుధవారం స్థానిక ఆయన కార్యాలయంలో విలేఖ రుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందన్నారు. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించని నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేట్ ఆసుపత్రిలలో ఇన్ పెషంట్లకు వైద్యం చేయడం లేదన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడటానికేనా కూటమిని ప్రజలు గెలిపించిందని ప్రశ్నించారు. పేదవారు వైద్యం కోసం డబ్బు లేక ఇబ్బంది పడకూడదని డాక్టర్ వైఎస్సార్ ప్రవేశపెడితే కూటమి ప్రభుత్వం దీనిని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. విష జ్వరాల నేపథ్యంలో చికిత్స అందడం లేదని, ఆరోగ్య శ్రీ కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకి అప్పగించే యోచనలో కూటమి ప్రభుత్వం వుందని ఆరోపించారు. ఆరోగ్య శ్రీ బకాయిలు వెంటనే చెల్లించి, విషజ్వరాలు ప్రబలు తున్న నేపథ్యంలో ప్రజలకు ఆసరాగా నిలవాలని డిమాండ్ చేశారు.

# సేఫ్టీ సెక్యూరిటీ ఉన్న యాప్‌ను మాత్రమే వినియోగించాలి

## స్టేట్ బ్యాంక్ మేనేజర్ వి.శ్యామ్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఖాతాదారులు తమ అకౌంట్స్ లో దాచుకున్న డబ్బుకు భద్రత కల్పించే సేఫ్టీ సెక్యూరిటీ ఉన్న యాపులను మాత్రమే ఉపయోగించుకోవడం శ్రేయస్కారంగా ఉంటుందని స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ వి.శ్యామ్ తెలిపారు. బుధవారం పుల్లారెడ్డి పేట లోని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన డిపాజిటర్ అవేర్నెస్ ప్రోగ్రాం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్యామ్ మాట్లాడుతూ, సాంకేతికతను అందిపుచ్చుకొని వినియోగిస్తున్న బ్యాంకు లావాదేవీలలో సైబర్ క్రైమ్స్ అధికమయ్యాయని, ఇలాంటి నేరాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని, ఆయన హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కు గురైన వారు అవమానంగా ఫీల్ కాకుండా, తనకు జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులతోపాటు, చుట్టుప్రక్కల వారికి సన్నిహితులకు తెలియపరిచి జాగ్రత్త పడేలా చూడాలని ఆయన తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 ఫ్రీ టోల్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని, భారతదేశంలోని అన్ని రకాల భాషలలో కి ఈ నెంబర్ అనుమతించబడిందని, ఆయన తెలిపారు, మనీ బ్యూరోపట్ల అవగాహన కలిగి ఉండాలని. ఖాతాదారులు తమ అకౌంట్స్ ను తామే స్వయంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ దుర్గన్న మాట్లాడుతూ, కరెన్సీ నోటు వచ్చిన నేటి తరం సాంకేతిక విప్లవము, కారణముగా ఇలాంటి సైబర్ క్రైమ్స్ పుట్టుకొస్తున్నాయని ఆయన తెలిపారు. అభివృద్ధి ఉన్నచోటనే ఫ్రాడ్ అధికంగా ఉంటుందని, ఆలోచనతో అప్రమత్తంగా



ఉండాలని ఆయన హెచ్చరించారు, ఆన్లైన్ గేమ్స్ నిరోధించాలని ఆయన సూచించారు. విద్యార్థులు, కుటుంబ సభ్యులతోపాటు, పరిసర ప్రజలను కూడా, సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు, హెడ్స్ అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ ,రిజర్వు బ్యాంకు వారి సమాచార పత్రమును, ప్రతి ఒక్కరూ చదివి పదిమందికి ఈ పరిజ్ఞానాన్ని పంచి పెట్టాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో రాటాకళాబృందం ఆలపించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, ఉత్తేజపరిచాయి ,ఈ కార్యక్రమంలో, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ తోపాటు ,కళాశాల లెక్చరర్స్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ డ్రైవింగ్ వల్ల ప్రమాదం జరిగితే తల్లిదండ్రులకి కడుపు కోత మిగిల్చడమే

**తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వాహనాలు నడిపేటప్పుడుపిల్లలకు తగు సూచనలు ఇవ్వాలి..**

**పరిమితికి మించి వాహనాలను నడిపేందుకు తల్లిదండ్రులు నిరాకరించాలి.**

**అధిక స్పీడు నివారించిన్నప్పుడే వారి కుటుంబం సుఖశాంతులతో జీవిస్తారు.**

**తల్లిదండ్రులకు పుత్రశోకం ఉండదు..**

**బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప..**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** రాష్ డ్రైవింగ్ వల్ల ప్రమాదం జరిగితే తల్లిదండ్రులకి కడుపు కోత మిగిల్చడమేఅనితల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వాహనాలు నడిపేట పుడుపిల్లలకు తగు సూచనలుఇవ్వాలి. బద్వేలు అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. వాహనాలు నడిపే వారూ ఈ విధంగాసూచనలు పాటిస్తే జిల్లాలో ప్రమాదాలు అరికట్టవచ్చున్నారు. భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి. నడవడానికి 2 సంవత్సరాలు. స్కూల్‌కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు, ఓటు హక్కు కై 18 సంవత్సరాలు, ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు,. పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు. ఇలా ఎ న్నో సందర్భాలలో వేచిఉంటాము. కానీఓవర్ టేక్‌చేసేసమయంలో వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము. వాహనాలు నడిపే టప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలు నడిపితే పొరపాటున మీరు నడిపే వాహనం యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంట లు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా ప్రమాదంలో వారి ప్రాణాలు కోల్పోతే వారి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిన వారవుతారు. అంతేకా కుండా మిమ్మల్ని నమ్ముకొని మీ ఇంటి వద్ద భార్యాబిడ్డలు ఎదురు చూస్తూ ఉంటారని వారిని ఏకాకగా చేయడమే అధిక స్పీడ్ వల్ల అనర్థాలు జరుగుతాయి అన్నారు. కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి.ముందు వెళ్ళేవారు వెళ్ళనీ.. వెనకాల హాయిగా ప్రయాణించాలన్నారు. ప్రతి వాహనదారుడుదయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ..హెల్మెట్ వాడుతూ.. వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోని మీ కుటుంబ సభ్యులతో సరదాగా ఆనందంగా జీవించాలన్నారు.మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి. వాహనదారులు ఇప్పటికైనా గమనించి అధిక వేగంతో నడపకుండా తమ తమ ప్రాంతాలకుజాగ్రత్తగా వెళ్ళండిఅనిబద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప వాహనదారులకు సూచనలను అందజేశారు.

# సిఏటిసి క్యాంప్ -7 నందు పాల్గొన్న ఎస్వీడిసి ఎన్సీసీ విద్యార్థులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు ఉన్న ఎన్సిసి యూనిట్ తరపు నుంచి విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరిగినటువంటి సిఏటిసి క్యాంప్ -7 నందు పాల్గొన్నారు. ఈ క్యాంపు 30 ఆంధ్ర బెటాలియన్ కడప నందు నిర్వహించగా, 10 రోజులు ఎన్సిసి క్యాడేట్స్ కు శిక్షణ తీసుకున్నారు. ఈ శిక్షణను ఆర్మీ ఆఫీసర్స్, బెటాలియన్ సుబేదార్ మేజర్స్ క్యాడేట్స్‌కు శిక్షణ ఇచ్చారు. డ్రిల్ క్లాసెస్, స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఇలా క్యాడెడ్స్ కు టైం టేబుల్ ప్రకారం గా శిక్షణ ఇచ్చారు. అందులో పాల్గొన్న క్యాడేట్స్ ఎన్సిసి బి సర్టిఫికెట్ మరియు సి సర్టిఫికెట్ కు సంబంధించిన ఎగ్జామ్ రాయడానికి అర్హత పొందడం జరుగుతుంది. ఈ ఎన్సిసి సర్టిఫికెట్స్ రావడం వలన ఉద్యోగ విషయంలోనూ తదుపరి కోర్సుల విషయంలోనూ రిజర్వేషన్ ఉంటుంది. ఆర్మీ జాబ్స్ కూడా ఎన్సిసి సర్టిఫికెట్ ఉన్నటువంటి ఫిజికల్ టెస్ట్ మాత్రమే ఉంటుంది. కాగా శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులను బుధవారం కళాశాల కరస్పాండెంట్ అరకట వేముల హరినారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి మాస్టర్ దావీద్, కళాశాల డైరెక్టర్ పృథ్వి నారాయణ, కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మరియు ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.

# అయ్యప్పను దర్శించుకున్న విద్యుత్ శాఖ అధికారులు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట నందు వెలసిన హరిహర సుత అయ్య ప్ప స్వామి ఆలయాన్ని విద్యుత్ శాఖ అధికారులు సందర్శిం చారు. జమ్మల మడుగు ఏడీఈ రాజగోపాల్ , ఎర్రగుంట్ల ఏడీఈ కిరణ్ కుమార్ ప్రొద్దుటూరు నార్త్ ఏఈ జబ్బార్ లు బుధవారం నాడు స్థానిక అయ్యప్పస్వామి ఆలయాన్ని దర్శించి స్వామివారికి పూజాదికాలు నిర్వహించారు. తదనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పి.వి కృష్ణారెడ్డి , ప్రధాన గురుస్వామి ఉండేల రాఘవరెడ్డి , గురుస్వామి శేఖరాచారి , ఆలయ పూజారి రాజశేఖర స్వామి ఆలయ కమిటీ సభ్యులు వంటమాస్టార్ కోటంగురు వాయపల్లి సుబ్బిరెడ్డి , తులసీశ్వర్ రెడ్డి అను సెల్ పాయింట్ నాగేశ్వర రెడ్డి, చెంద్రాయుడు మరియు లైన్ మేన్ కుమ్మి తి వెంకట సుబ్బారెడ్డిలు అధికారులకు సాలువాలతో పూలమాలలతో సత్క రించి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఖాజీపేట ఎంపీటీసీ జంగిటి శివప్రసాద్, సుంకేసుల డి.బి వెంకటసుబ్బారెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మూలే శ్రీనాథ రెడ్డి, లైన్ మేన్ కె.వి.సుబ్బారెడ్డి, కొంగాని హరీష్ యాదవ్, సుబ్బు, బాలు, నరేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు రాధికను ఘనంగా సన్మానించిన సర్పంచ్ మూలగురమ్మ..!



**బద్వేల్ (కాశినాయన)మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ఎస్టీకాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధికను రెడ్డి కొట్టాల సర్పంచ్ మూల గురమ్మ, ఆమె కుమారుడు తిరుపతి బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ ఏడాది జూన్లో రాధిక రెడ్డి కొట్టాలలోని ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చారు. నాటినుండి పేద విద్యార్థుల చదువు కోసం తన వంతు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆగస్టు 15న జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ నుండి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రతిభా పురస్కారం పొందారు. అలాగే సెప్టెంబర్ 5న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఉపాధ్యాయురాలు రాధికను సర్పంచ్ మూలగురమ్మ, ఆమె కుమారుడు తిరుపతి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడారు. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల హెచ్ఎం వాకా చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వల్ప కాలంలోనే రాధిక రెడ్డికొట్టాల ఎస్టీ కాలనీ విద్యార్థులకు చక్కగా బోధన చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. తనను సన్మానించిన సర్పంచ్‌కు, సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రాధిక ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖదీర్ బాష, దేవరాజు, స్థానికులు కొండయ్య, బాలకృష్ణ, సిద్దయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలను ప్రతిబింబించేలా దేవీ నవరాత్రి ఉత్సవాలు

### సమిష్టి కృషితో దసరా వేడుకలను విజయవంతం చేద్దాం
### పులివెందుల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు శ్రేష్టి





**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నవరాత్రి ఉత్సవాలను సమిష్టి కృషితో విజయవంతం చేద్దామని పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు శ్రేష్టి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ మూడో తేదీ వరకు 11 రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు జరుగుతాయని, రంగురంగుల విద్యుత్ దీపాలతో, అమ్మవారి అలంకరణ ఉంటుందని తెలియజేస్తూ ఈనెల 22న ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి బాలా త్రిపుర సుందరి దేవి, 23న మీనాక్షి దేవి, 24న అర్ధనారీశ్వర, 25న గాయత్రీ దేవి, 26 ఉదయం వనవిహారినీ దేవి అదేవిధంగా సాయంకాలం శాకంబరీ దేవి, 27న అన్నపూర్ణాదేవి, 28న వారాహి దేవి, 29న సరస్వతీదేవి, 30వ తేదీ మహిషాసుర మర్దిని, ఒకటవ తేదీ గజలక్ష్మి దేవి, మరియు చివరిదైన 11వ రోజు విజయలక్ష్మి దేవి అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చునని అదేవిధంగా మూడవ తేదీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకారంలో పాన్పు సేవ మరియు అన్నదాన కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలను ముగించడం జరుగుతుందని పై ఉత్సవాలను ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ కుమార్ శర్మ మరియు అర్చకులు ఓలమయ్య శర్మ వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడునని కావున ఆర్యవైశ్య సంఘం, ఆవోప, వాసవి మహిళా సంఘం, వాసవి యువజన సంఘం మరియు వాసవి సేవా సభ్యుల సహాయ సహకారాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని కావున పట్టణ మరియు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఉత్సవాలను తిలకించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## పేద ప్రజల నుండి అధికంగా డబ్బులు వసూలు చేసే ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీలను అరికట్టాలి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** పేద ప్రజల నుండి ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీలను అధికారులుఅరికట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు.బద్వేల్ పట్టణంలో ప్రస్తుతం వాతావరణం మార్పుల వల్ల ప్రజలు జ్వరాలు బారిన ఎక్కువగా అనారోగ్యాలకు గురి అవుతున్న తరుణంలో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఇదే అదునుగా చూసుకొని ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. బుధవారం బద్వేల్ పట్టణంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... జిల్లా లో ప్రస్తుతం విష జ్వరాలు ఎక్కువ గా వస్తున్నాయని అన్నారు.విష జ్వరాలు బారిన పడిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.అయితే ఇటువంటి పరిస్థితిని జిల్లా లోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు రకరకాల టెస్టుల పేరుతో పరీక్షలు నిర్వహించి చికిత్స కోసం ప్రజల వద్ద నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇదే అదునుగా చూసుకున్న డయాగ్నొస్టిక్ సెంటర్లు కూడా అధిక ఫీజులు టెస్టులకు వసూలు చేస్తున్నారని అన్నారు. ఆసుపత్రులు యాజమాన్యాలు డయాగ్నొస్టిక్ సెంటర్లతో టయ్యప్ అయి కమీషన్‌తో ప్రజలను పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఆర్ఎంపి క్లినిక్ నడుపుకునే వారు కూడా అర్హత లేకున్న సలీం బాటిల్లు ఎక్కిస్తూ ఇంజక్షన్ వేస్తూ డబ్బులు అధికంగా వసూలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మారుతున్నారన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికార ఇటువంటి వాటి పై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని లేకుంటే డివైఎఫ్ఐఅధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆదిల్ రూరల్ అధ్యక్షులు ముడుమాల ఓబుల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ సహాయ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## పొలం పిలుస్తోంది కార్యక్రమం భాగంగా యూరియా పై రైతులకు అవగాహన

### ఏడిఏ వెంకట సుబ్బయ్య



**బద్వేల్ (గోపవరం) మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని గోపవరం మండలం, టి సంద్రపల్లె గ్రామ పంచాయతీ నందు టి సంద్రపల్లె మరియు యస్ రామాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో బాగంగా బుధవారం వ్యవసాయ అధికారి విజయ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ని ఏడిఏ వెంకటసుబ్బయ్య ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది లో బాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం యూరియా పై అవగాహన కల్పిస్తూ శాస్త్రవేతలు నిర్ణంచిన మొతదులకంటే ఎక్కువగా వాడితే పంటలకు తెగుళ్ల ఎక్కువరావడం జరుగుతుంది, అలాగే వాటికీ పురుగుమందులు స్ప్రే చేయడం వల్ల పెట్టుబడి ఎక్కువ ఆదాయం తక్కువ అన్న రీతిలో ఇపుడు రైతులు అనుసరిస్తున్నారు, కాబట్టి రైతులకు మా విన్నపం ఏమంటే దాదాపుగా ఎరువులు పురుగు మందులు వాడకం మోతదు కంటే మించకుండా వాడాలి లేదా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే మీకు పెట్టుబడి తక్కువ అయితుంది నాణ్యమైన ఉత్పత్తులు పండుతారని తెలుపుతున్నాం, అలాగే పై పాటుగా నానో యూరియా ఎకరాకు 500ml పిచి కారీ చేసుకుంటే మంచిది. అలాగే ఈ పంట నమోదు తప్పనిసరిగా చేపించు కోవాలి లేదంటే మీకు వచ్చే పథకాలు అన్ని కూడా ఈ పంట నమోదు పై ఆధారపడి ఉంటాయి కాబట్టి బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని ప్రతి రైతు ఉపయోగించు కోవాలని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమం లో ఏఈఓ ఓబయ్య, ప్రకృతి వ్యసాయ సిబ్బంది విజయభాస్కర్ రెడ్డి, ఓబులేసు, సునందన, పాల్గొన్నారు

## టిడిపి నుండి వైకాపా పార్టీలోకి 12 కుటుంబాలు చేరిక

### పార్టీ కండువాలు కప్పిన ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి



**పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం వేముల ఎస్సీ కాలనీలోని టీడీపీకి చెందిన 12 కుటుంబాలు బుధవారం వైఎస్సార్సీపీ పార్టీలో చేరారు. వైఎస్సార్సీపీ మండల ఇన్చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డిల ఆధ్వర్యంలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వైకాపాపార్టీ కండువాలు వేసి వైఎస్సార్సీపీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చాగలేటి ప్రతాప్, అలవలపాటి గంగాధర, గుంటెన్న, రాచూరు రాఘువ, కొండూరు శ్రీనివాసులు, ఉలిమెల్ల గంగాధర్, గొందిపల్లె గంగాధర్, గొందిపల్లె కరుణాకర్, చాగలేటి పుల్లయ్య, గొందిపల్లె సుమంత్, కొట్టం శ్రీరాములు, గొందిపల్లె రామాంజులతోపాటు మరికొంతమంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేయకుండా మభ్యపెడుతూ ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి బాగా జరిగిందని, రాబోయే కాలంలో ఇంకా బాగా అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశ్యంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చలపతి, నాగప్ప, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నవరాత్రుల పుస్తక ఆవిష్కరణ



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలో అమ్మవారి శాల వీధిలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి నవరాత్రుల ఉత్సవాల బుక్కును బుధవారంఆవిష్కరించిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రులు ఈనెల22వ తేదీ ప్రారంభమై అక్టోబర్ నెల మూడో తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న మని వారు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అదే విధంగా భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు సాయంత్రం 6 నుంచి 10 గంటల వరకు అమ్మవారిని దర్శించుకోవచ్చని వారి సందర్భంగా తెలిపారు. అదేవిధంగా అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చుఅని ఈసందర్భంగావారు తెలిపారు. అనంతరం అమ్మవారిని దర్శించుకునే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆర్యవైశ్య వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ముద్దనూరు రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలి

ఎంపీవైయస్ అవినాష్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఆర్యవైశ్య నాయకులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ముద్దనూర్ రైల్వే స్టేషన్లో తిరుమల, హరిప్రియ, పూణే ఎక్స్‌ప్రెస్ రైలు తదితర రైళ్ళను ముద్దనూరు రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కొప్పురపు వెంకట సుధాకర్, ఉపాధ్యక్షులు వెంకట కృష్ణ మోహన్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కార్యదర్శి వెంకట సుబ్బరాజా, కోశాధికారి నాగేంద్ర కుమారులు స్థానిక భాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నీ కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించే వారమని గతంలో రైళ్లు ముద్దనూరులో నిలుపుదల చేసేవారని,కరోనా సమయము నుండి రైలు స్టాపింగ్ చేయలేదని, ముద్దనూరులో యధావిధిగా ఎక్స్‌ప్రెస్ రైలను ముదునూరు రైల్వేస్టేషన్లో ఆపే విధంగా చొరవ తీసుకోవాలని వారు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కోరారు. ఇందుకు స్పందించిన ఎంపీ కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యనుపరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## స్కిల్ డెవలప్మెంట్ సహకారం - విదేశీ అవకాశాలకు కొత్త ద్వారం

కడప ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జర్మనీ భాష శిక్షణ ప్రారంభం

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ శేషాద్రి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విదేశీ ఉద్యోగాల వైపు నర్సింగ్ విద్యార్థులకు మార్గం వేస్తూ, కడప రిమ్స్ పరిధిలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జర్మన్ భాష శిక్షణ కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ( ఏపిఎస్ ఎస్ డిసి) ఆధ్వర్యంలో, నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ ఈ శిక్షణను అందించనుంది, కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. శశికళ శేశాద్రి దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్మనీలో నర్సింగ్ రంగంలో మంచి డిమాండ్ ఉంది. జర్మన్ భాషలో నైపుణ్యం పొందిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు, అనంతరం నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఏపిఎస్ ఎస్ డిసి మన సంస్థను ట్రైనింగ్ ఏజెన్సీగా నియమించింది, 8-10 నెలల పాటు ఎ1 నుంచి బి2 స్థాయిల వరకూ సర్టిఫైడ్ ట్రైనర్లు భాషా శిక్షణ ఇస్తారు, విద్యార్థులను జర్మన్ హెల్త్‌కేర్ రంగానికి సిద్ధం చేస్తాం అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, నిహార్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని గవర్నమెంట్, ప్రైవేట్ కళాశాలలో 2025-26 విద్యా సంవ త్సరానికి అడ్మిషన్లకు సంబంధించి న నోటిఫికేషనన్ను ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు (ఏపీపీఎంబీ) విడుదల చేసింది. రెండేళ్ల కాల వ్యవది పారా మెడికల్ (అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్) డిప్లొ మా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నారు. పారా మెడికల్ ట్రైనిం గ్ కోర్సు నందు ప్రవేశం కొరకు ఇంటర్మీడియట్ పాసైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కొరబడు తున్నవి. ఈ శిక్షణ కడప జిల్లా నందు గుర్తింపు పొందిన ప్రైవేటు పారా మెడికల్ శిక్షణా కేంద్రాలలో ఇవ్వబడుతుంది. దరఖాస్తుల గడువును 27 సెప్టెంబర్ 2025 తేదీ వరకు పొడగించడం జరిగినది. కావున అర్హత గల వారు దరఖాస్తు లను 27 సెప్టెంబర్ 2025 తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా ధికారి, కడప వారి కార్యాలయంలో అందచేయా లని సూచించారు. పూర్తి వివరాల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు అధికార వెబ్సైట్ www.apsahpg.co.in నందు చూడగలరన్నారు.

# ఘనంగా మోడీ 75వ జన్మదిన వేడుకలు

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మాచనూరు సుబ్బారాయుడు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన కార్యక్రమాన్ని బుధవారం మైదుకూరు బిజెపి కార్యాలయంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మాచనూరు సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తర్వాత మేగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం సుబ్బారాయుడు మాట్లాడుతూ భారతమాత ఖ్యాతిని ఖండాంతరాల వరకు విస్తరింపజేస్తూ నవభారత నిర్మాణంలో నిత్య కృషివలుడుగా, సుదీర్ఘకాల సమస్యలను సున్నితంగా పరిష్కరించిన సుసాధ్యుడు భారతమాత ముద్దుబిడ్డ మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మైదుకూరులో గత నాలుగు సంవత్సరాలుగా బిజెపి కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని బిజెపి కార్యాలయం కేంద్రంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను పల్లె పల్లెలో ఇంటింటికి తీసుకొని పోయామని మోడీ పాలనను ప్రజలే తమ కంటే ముందుగా దేశానికి చేస్తున్న సేవలను ఫేస్బుక్, వాట్సప్, యూట్యూబ్ల ద్వారా ప్రతి విషయాలను గమనిస్తున్నట్లు తెలిపారు. మైదుకూరు నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వం నమోదు చేయడం జరిగిందని నరేంద్ర మోడీ పాలన దేశంలో అభివృద్ధి పథంలో నడిచిందని దేశం కట్టుదిడ్డమైన ఆయుధ సామాగ్రిని ప్రపంచ దేశాలతో ఒప్పందాలు ఎంతో అద్భుతమని, ఏ దేశం వెళ్లిన గాని మన దేశ కీర్తి స్థాయిని ప్రపంచ దేశాలు మెచ్చుకుంటున్నాయని. ఇప్పటికి మూడుసార్లు ప్రధానమంత్రిగా దేశంలో పట్టం కట్టారని 11 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ప్రపంచ దేశాలు సాగిలపడి నమస్కారం చేసే విధంగా భారతదేశ ప్రఖ్యాతిగాంచి నిబద్ధత కలిగి ఎక్కడ అవినీతి లేని మచ్చలేని మనిషిగా ఎదిగారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో మాచనూరు సుబ్బరాయుడును శాలువాతో సన్మానించి మోడీ గారి పథకాలను ఆశయాలను మైదుకూరు కేంద్రంగా ముందుకు తీసుకుపోతున్నందుకు వారిని అభినందించడం జరిగింది. మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్ మైదుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ కరిముల్లా, బిజెపి నాయకులు ఎల్లారెడ్డి, చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు దేవేంద్ర, రామకృష్ణ,బిజెపి నాయకులు కార్యకర్తలు చారిటబుల్ ట్రస్ట్ సమాజ సేవకులు అభిమానులు పాల్గొన్నారు.

## టైలరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల ప్రాంతంలో మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథాశ్రమం, వృద్ధాశ్రమం, మధ్యాహ్నం భోజన పథకం, వైద్య సేవలు వంటి ఎన్నో సమాజ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసినదే. ఈ క్రమంలోనే ఆరు నెలల క్రితం బ్రయాన్స్ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి విజయవంతంగా 20 మంది మహిళలు శిక్షణ పూర్తి చేశారు. వారికి ఉచిత కుట్టు మిషన్లు, ట్రైనింగ్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. రెండవ బ్యాచ్ 20 మంది మహిళలకు శిక్షణా కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డిసీ గోవింద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005వ సంవత్సరం మదర్ థెరెసా ఫౌండేషన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి స్థాపించగా దినదినాభివృద్ధి చెందుతూ మన ప్రాంతంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నారని ప్రతి కార్యక్రమంలో నా ప్రోత్సాహాన్ని అందిస్తున్నానని తెలియజేస్తూ ఇంకా ఎక్కువ మంది మహిళలకు ఆర్థిక స్వావలంబన ఏర్పడేలా మంచి మంచి నిర్ణయాలు తీసుకోవాలని ఎంటిఎఫ్ నిర్వాహకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, అమితారెడ్డి, ప్రజల రెడ్డిలను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడ్ వైస్



చైర్మన్ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ లు సి భాషా, చెన్ను రాజశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, టేకుర్పేట సర్పంచి రమణారెడ్డి, రాజకీయ ప్రముఖులు రాజీవ్ భాషా, రాళ్లపల్లి నరసింహులు, రుద్రవరం ప్రసాద్, జల్లి చినరాయుడు, సిద్ధమూర్తి రాజారెడ్డి, చాపాటి నారాయణరెడ్డి, సాయి నారాయణరెడ్డి, బైరెడ్డి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సన్మానం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సెప్టెంబర్-5న అందుకునేందుకు అందుబాటులో లేకపోవడంతో మంగళవారంకడప జిల్లా విద్యా శాఖ అధికారియస్. శంషుద్దీన్ మరియు అన్నమయ్య జిల్లా విద్యా శాఖ అధికారి సుబ్రహ్మణ్య చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న యస్. వి. సత్యనారాయణ అభినందనలు.ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి నిత్యానందరాజు జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ బి. సాంబశివారెడ్డి ఎస్ టి యు జిల్లా అద్యక్షులు %ూ%. ఎండి.ఇలియాష్ బాష కలసపాడు మండల విద్యా శాఖ అధికారి యస్. మస్తాన్ వలి,సమగ్రశిక్ష ఏ ఏ ఎం ఓ టి. విజయభాస్కరుడు, ఎస్ టి యుమాజీ నాయకులు యమ్. రామకృష్ణారెడ్డి , బి. బాలరాజు-ఎస్ టి యు రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు, యస్. మహబూబ్ బాష, పోరుమామిళ్ల మండల శాఖ అధ్యక్షుడు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎగుపల్లె పాఠశాల బిల్డింగ్ కొరకు స్థల వివాదం పరిష్కారం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎగువపల్లి ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలోనే కొనసాగుతా ఉంది. అ పాఠశాలకు నూతన భవనం నిర్మించాలంటే గ్రామంలో సరైన ప్రదేశంలో స్థలము లభ్యత లేదు, కానీ పాఠశాలకు ఆనుకొని పడమర దిశలో కొంత స్థలం అయితే ఖాళీగా ఉంది. ఈ స్థల యజమానిని పాఠశాల యాజమాన్యం గత కొన్ని సంవత్సరాల నుండి పాఠశాలకు స్థలాన్ని దానంగా గాని లేదా ఖరీదు గాని ఇవ్వమని అడుగుతూ ఉన్నప్పటికీ ఆయన సరైన స్పందన లేదు. ఇటీవల ఈ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఎగువ పల్లె పాఠశాల టీచర్ శివశకుంతలమ్మ పట్టుదలతో ఆమె భూమి యజమాని అడగంగా ఎగువపల్లి విద్యార్థులకు ఇది మంచి భవిష్యత్తు ఉంటుంది ఆ భవిష్యత్తును కాపాడిన వారవుతారని ఆమె అన్నారు. అప్పుడు భూమి యజమాని ని గ్రామస్తుల సహకారంతో లింగాల మండలం ఎమ్మార్సీ సిబ్బంది ప్రోద్బలంతో క్రిష్టిపాటి, శివారెడ్డి స్థల యజమాని అ స్థలాన్ని 25000 రూపాయలకు ఇవ్వడానికి అంగీకారం తెలియజేస్తూ హామీ పత్రం ఇవ్వడం జరిగింది. స్థల పరిష్కారం జరిగింది కాబట్టి రాబోయే రోజుల్లో పాఠశాలకు నూతన భవనం నిర్మించడానికి మార్గము ఏర్పడింది. ఈరోజు జరిగిన ఈ సమావేశంలో మండల ఎంఈఓ లు రామకృష్ణయ్య విశ్వనాథ రెడ్డి, లింగాల మండలంలో పనిచేసి వెళ్లిన రాజశేఖర్ రెడ్డి ,ఎమ్మార్సీ సిబ్బంది శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, కవి నాథ్, జై చంద్ర, గంగరాజు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా విశ్వకర్మ యజ్ఞ జయంతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శ్రీ విశ్వకర్మ యజ్ఞ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ఆచార్ల కాలనీలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో విశ్వకర్మ యజ్ఞ జయంతి మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చుల పుల్లయ్య, యువ నాయకులు బచ్చుల వీరప్రతాప్ ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు తరుణంద్రే ఆచారి, డైరెక్టర్ శ్రీనివాసులు ఆచారి, వెంకట రమణ, నాగారాజు, కృష్ణ, చంద్ర, పుల్లయ్య, గురు, కుళ్ళు శ్రీను, ధనుంజయ, భాస్కర్ రావు, మల్లి, పెడకంటి ఆచారి, విశ్వరూప ఆచారి, సుబ్రహ్మణ్యం, శ్రీను, అంజి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోనే యూరియా పంపిణీ

### 1056 బస్తాలు రైతులకు అందజేత
### ఏవోశివరామకృష్ణారెడ్డి




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** రైతు సేవా కేంద్రాలు ఫర్టలైజర్స్ దుకాణాల ద్వారా గ్రామాల్లోనేరైతులకు యూరియా అందించేలా చర్యలు తీసుకున్నామని మండల వ్యవసాయ అధికారి ఎస్. శివరామకృష్ణారెడ్డి తెలిపారు బుధవారం 48 టన్నులు 1056 బస్తాల యూరియాను రైతులకు అందించామన్నారు వెలవలి గ్రామంలో రైతు సేవ కేంద్రం మదీన ఫర్టిలైజర్స్ దుకాణం తొండలదిన్నె రైతు సేవా కేంద్రం టంగుటూరు కూలూరు గ్రామాల రైతులకు రాజుపాళెం మన గ్రోమోర్ సెంటర్ ద్వారా యూరియా పంపిణీ జరిగిందన్నారు ఇంకా యూరియా అవసరమున్న రైతులకు మరో మారు పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు యూరియాకోసం రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు

## బోనాల గ్రామంలో మెడికల్ క్యాంపు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని బోనాల గ్రామంలో హెల్త్ వెల్ నెస్ సెంటర్ నందు స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంను ఏర్పాట్లు చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్నకుమార్, మరియు డాక్టర్ గౌతమి పాల్గొన్నారు. డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఈ హెల్త్ వెల్ నెస్ సెంటర్ లో ఈ సచివాలయ పరిధిలోని చిన్న పిల్లలకు మరియు మహిళలకు సంబందించి వైద్య పరీక్షలు చేశామన్నారు. అలాగే చిన్న బిడ్డలకు వాక్సినేషన్, గర్భిణీ స్త్రీ లకు రక్త పరీక్షలు బీపీ.పరీక్షలు చేయడం జరిగింది అన్నారు. డాక్టర్ గౌతమి ఇలా ప్రతిరోజు ప్రతి సచివాలయంలోని హెల్త్ వెల్ నెస్ సెంటర్ నిర్వహిస్తామని ఆ సచివాలయ గ్రామ ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్, సిబ్బంది మరియు పి హెచ్ సి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీటీవో తేనెదెల లక్ష్మయ్య,




**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిషత్ కార్యాలయంలో నీ సభాభవనంలో బుధవారం మండల అధ్యక్షులు తెనిదేల లక్ష్మయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలానికి కావలసిన యూరియా పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దేవి పద్మలత సమాధానం చెబుతూ మండలంలో 16 వేల ఎకరాలలో వరి పండించడం జరిగిందని 32వేల బస్తాల యూరియా అవసరముండగా మండలానికి కేవలం 1వేయి మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే మండలానికి రావడం జరిగిందని 5వందల మెట్రిక్ టన్నులు ప్రైవేట్ దుకాణాలకు, 5వందల మెట్రిక్ టన్నులు రైతు భరోసా కేంద్రాలకు రావడం జరిగిందన్నారు. మండలానికి రావలసిన మిగిలిన మెట్రిక్ టన్నుల యురియాను పై అధికారులతో మాట్లాడి తొందరగా మండలానికి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నానో యూరియాను కొద్ది కొద్దిగా వాడి దాని వలన కలిగే ప్రయోజనాన్ని గుర్తించి మనము నానో యూరియాకు అలవాటు పడటం వలన రైతు లబ్ది పొందే అవకాశలు ఉన్నాయన్నారు. యూరియా బస్తా మీద కేంద్ర ప్రభుత్వం 17వందలు సబ్సిడీ ఇస్తుందని, కానీ నానో యూరియా వాడే రైతులకు 8వందల రూపాయలు రైతుల అకౌంట్లో వేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపీపీ లక్షుమయ్య మాట్లాడుతూ మండలానికి రావలసిన యూరియా పైన మండల పరిషత్ తీర్మాణం చేయడం జరిగిందని ఆ తీర్మానాన్ని కలెక్టర్ గారికి పంపడం జరుగుతుందన్నారు. అలాగే సమయంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా నీరు నిలవ లేకుండా చూసుకోవలసినదిగా కోరారు. తాగునీరు, సాగునీరు, వైద్యము, విద్యుత్ అధికారులు వెళ్లవేల ప్రజలకు అందుబాటులో ఉండి వాళ్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ గురుమోహన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో 25వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని. గ్రీన్ ఫీల్డ్ వారు ఇరిగేషన్ వారితో పర్మిషన్ తీసుకోక పోవడం వలన ఈ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా నీటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావలసినదినదిగా ఏఈ కోరారు. అలాగే మండల పరిధిలోని అన్ని ప్రధాన శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరకిశోర్, డిప్యూటీ తహశీల్దార్ యన్. కృష్ణారెడ్డి,ఎంఈఓ రవిశంకర్, ఉపాధ్యక్షులు శ్రీయపురెడ్డి బాలనరసింహారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓటు అవగాహన పై ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ప్రచారం




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** ఓటర్ల చైతన్యంతో ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన గ్రామాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తాయని యోగి వేమన విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకము యూనిట్-9 పీవో,ఎం సీ. ఏ. శాఖ సహ ఆచార్యులు డా. కె. శ్రీనివాసరావు అన్నారు. చింతకొమ్మదిన్నె మండలంలోని శివాజీ నగర్ లో ని “గడప గడపలో ఓటరు చైతన్యం” కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వలంటీర్లు వివరించారు. ముఖ్యంగా, 18 ఏళ్లు పూర్తి చేసుకున్న యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ ఐ.డీ.ని పొందాలని తెలిపారు. ఓటర్ ఐ.డీ. కోసం ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ ఎలా చేయాలో ప్రాక్టికల్ డెమో ద్వారా చూపించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్య హక్కుగా ఎలా పనిచేస్తుందో, ఓటు హక్కు వినియోగించకపోతే ఎదురయ్యే సమస్యలను వివరించారు. సరైన నాయకులను ఎన్నుకోవడంలో ఓటు ఎలా కీలక పాత్ర పోషిస్తుందో, ఫేక్ ఓటింగ్, డబ్బు ప్రభావానికి వ్యతిరేకంగా ప్రజల చైతన్యం ఎలా అవసరమో వంటి విషయాలపై అవగాహన కల్పించారు: ఈ సందర్భంగా గ్రామ శుభ్రత పై దృష్టి సారించారు. డ్రైనేజ్ వ్యవస్థను శుభ్రపరచడం, రోడ్లు కు ఇరువైపుల ఉన్న ముళ్ళ పొదలను తొలగించడం వంటి పర్యావరణ శుభ్రత కార్యక్రమాల్లో వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజల నుండి వైవీయూ వాలంటీర్లు ప్రశంసలు అందుకోవటం ఆనంద దాయకమని కడప జిల్లా జాతీయ సేవా పథకము కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీ సి . నారాయణ రెడ్డి పాల్గొన్నారు. .

## పారిశుద్ధ్య పనులను నిర్లక్ష్యం చేయవద్దు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో పారిశుద్ధ పనులు నిర్లక్ష్యం చేయకుండా ఏరోజుకారోజు పూర్తిస్థాయిలో సిబ్బంది నగరాన్ని శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు, బుధవారం మార్నింగ్ విజిట్ లో భాగంగా గౌస్ నగర్, ఓల్డ్ రిమ్స్, శంకరాపురం, చిన్నచౌక్ ప్రాంతాలలో జరుగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు, వర్షాకాలం సందర్భంగా ఎక్కడ వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు, ప్రతిరోజు మురికి కాలువలు శుద్ధం చేస్తూ నీళ్లు పోయేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు,

## ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలి

### సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండలము పరిధిలోని చదిపిరాళ్ల మరియు రామచంద్రాపురం గ్రామ రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి రైతులకు తెలియజేశారు. రబీ సాగుకు అనుకూలమైన పంటలను గూర్చి రైతులకు తెలియజేశారు. మినుము శనగ పంటలు వేసే రైతులను ఉద్దేశించి సాగు పద్ధతి, ఎరువుల యాజమాన్యం, విత్తన శుద్ధి సస్యరక్షణ చర్యలను గూర్చి వివరించారు. డి ఏ పి ఎరువులు కమలాపురం మండలంలోని చదివిరాల్ల, నల్లింగాయపల్లి రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని, ఆరోగ్యవంతమైన మంచి దిగుబడిని పొందవచ్చని తెలిపారు. ఖరీఫ్ 2025 కు సంబంధించి ఈ పంట నమోదు సెప్టెంబరు 30వ తేదీ లోపల పూర్తి అవుతుందని కావున ఇంకా ఎవరైనా రైతులు ఈ పంట నమోదు చేసుకోనట్లయితే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సునీల్ కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్వరూప లతా కుమారి మరియు రైతులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా రోడ్డు నిర్మాణ పనులు

## ఒక్కోచోట ఒక్కో విధంగా డ్రైనేజీ నిర్మాణ పనులు - గతంలో మార్కింగ్ ఎందుకు ఇచ్చినట్లో ! సిపిఐ నాయకులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఒకపక్క రెవిన్యూ అధికారులు మరోపక్క ఆర్ అండ్ బి అధికారులు ఒకరిపై ఒకరు స్పష్టత లేని రోడ్డు డివైడర్, డ్రైనేజీ పనులు నిలిపివేయాలని పోరుమామిళ్ల మండలం సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ లు వారిబృందంతో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని రోడ్డు పనులు అడ్డగోలుగా, రకరకాల కొలతలతో రోడ్డు నిర్మాణ పనులు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని తెలిపారు. ఈ రకమైన నిర్మాణంలో ఆంతర్యం ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నట్టు ఆర్ అండ్ బి ఏ ఈ ,డి ఈ లు ఆర్భాటం చేయడం తప్ప , గతంలో రెవెన్యూ అధికారులు మార్కింగ్ చూపించినంత వరకు నిర్మాణం పనులు చేయకపోవడం దారుణంగా ఉందన్నారు.రోడ్డు వెడల్పులో పార్కింగ్ ప్రదేశం ఎంత అనేది ఎవరికి అంతు పట్టడం లేదన్నారు.పార్కింగ్ మరియు డ్రైనేజీ కొరకు కేటాయించిన కొలతలలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా ఉందన్నారు. పార్కింగ్ ప్రదేశం ఎక్కడో తోపుడు బళ్ళు ఎక్కడ పెట్టుకోవాలో వాహనాల పార్కింగ్, జీపుల స్టాండ్, పండ్లు పూల దుకాణాలు, చిరు వ్యాపారుల అంగళ్లు మొదలగు వాటి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. రోడ్డు నిర్మాణానికి ఇచ్చిన కొలతలపై ప్రజలకు వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొలతలను అనుసరించి మిద్దెలు ఎన్ని పగలగొట్టారో, ఇంకా రోడ్డుపైనే ఉన్న రూముల పరిస్థితి ఏంటో ఈ విధంగా అడ్డగోలు రోడ్డు నిర్మాణాలు జరుగుతూ ఉండడంలో మతలబు ఏమిటో ప్రజలకు అంతు చిక్కడం లేదు. జిల్లా అధికారులు ఈ నిర్మాణ పనులపై చొరవ తీసుకుని సక్రమంగా నిర్మాణ పనులు జరిగేలా చూడాలని సిపిఐ మండల కమిటీ కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చెన్నయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య, మండల నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు సేవలందించడం అభినందనీయం

-సీఐ విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషఫణి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** అనాధ వృద్ధులకు సేవలు అందించడం అభినందనీయమని సీఐ విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేష ఫణి లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిప్పులూరు గ్రామంలో ఉన్న ఎద్దుల పెద్దశేషమ్మ అనాధ ఆశ్రమం ఆరవ వార్షికోత్సవం ఎద్దుల నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీఐ విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషఫణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎంతోమంది అనాధలను అభాగ్యులను అక్కును చేర్చుకుంటున్న ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ ఆశ్రమం ఇంతటి గొప్ప సేవ కార్యక్రమం చేస్తున్న ఎద్దుల నాగేంద్ర ను అభినందించారు. తల్లిదండ్రులను బయట వదిలేసినటు వంటి వారిని అక్కున చేర్చుకొని నేనున్నానంటూ ఏ టైంలో అయినా ఎవరు ఫోన్ చేసినా స్పందించి అక్కడికి వెళ్లి తను చేయాల్సిన కార్యక్రమం చేసుకొని తీసుకొని రావడం చాలా గొప్ప విషయం అన్నారు. అనాధ శవాలకు అంత్యక్రియలు కూడా నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో సహకరించిన దాతలు, ఎన్జీవోస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో సేవలందిస్తున్న ఎన్జీవోలను సన్మానించారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణించాలన్న నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కుతీసుకోవాలి

### విద్యార్థి విభాగాల నాయకులు




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ వైస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త గారి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏఐఎస్బి జిల్లా కన్వీనర్ రాజేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, వైస్సార్సీపీ కమలాపురం అధ్యక్షులు గుమ్మల సాయి కుమార్ రెడ్డి, వైస్సార్టియుసి జిల్లా అధ్యక్షులు జాషువా, వైస్సార్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వైస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సందీప్ రెడ్డి, వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్, కడప నగర వైస్సార్సీపీ విద్యార్థి విభాగం ఉపాఅధ్యక్షులు జబ్బార్, వైస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తడుకు చెరువుకు రైతులకు ప్రజలకు సాగు నీరు త్రాగునీరు అందించాలని ప్రతిపాదించింది టిడిపి ప్రభుత్వమే

**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం. ఆయకట్టు ప్రెసిడెంట్ గంగసాని వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెల్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మూలాలు 2018 నాటివి, ఆ సమయంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే మరియు ఇన్చార్జ శ్రీమతి విజయమ్మ, ఈ ప్రతిపాదనకు అవసరమైన సమాచారాన్ని సేకరించడానికి మాజీ జెడ్పిటిసి నందిగారి వెంకట సుబ్బారెడ్డితో పాటు కలసపాడు మండల నాయకులను అప్పగించారు. ఈ అభ్యర్థనకు ప్రతిస్పందిస్తూ, మాజీ జెడ్పిటిసి నందిగారి వెంకట సుబ్బారెడ్డి చొరవ తీసుకుని తెల్లపాడు, ధూలమారుపల్లి, తంబలపల్లి మరియు రామాపురం రైతులతో కలిసి పనిచేశారు. అవసరమైన అన్ని వివరాలను సేకరించి బద్వేల్ టిడిపి ఇంఛార్జ్ శ్రీమతి విజయమ్మకు సమర్పించారు, ఆమె ఈ ప్రతిపాదనకు ప్రాధాన్యతనిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పించారు. 2019లో ప్రభుత్వం మారడంతో ఈ ప్రతిపాదన పక్కన పడినప్పటికీ, ఈ ప్రాజెక్టును 2023%-%2024లో పునరుద్ధరించారు. ఈ దశలో, మూడు మోటార్లు మరియు ఒక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. అయితే, సాంకేతిక సమస్యల కారణంగా ప్రారంభోత్సవం రోజే ఒక మోటారు విఫలమైంది మరియు ఇటీవల, ట్రాన్స్‌ఫార్మర్ మరియు మోటార్ సమస్యల కారణంగా కార్యకలాపాలు మళ్లీ అంతరాయం కలిగింది. ఈ విషయాన్ని వెంటనే టీడీపీ బద్వేల్ ఇంచార్జ్ రెతీష్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు, ఆయన వెంటనే సంబంధిత శాఖతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూశారానితెల్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును 2018లో టీడీపీ నాయకులు ప్రారంభించినప్పటికీ, గత కొన్ని సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రాజెక్టును పని స్థితికి తీసుకురావడానికి తమ వంతు కృషి చేశారని గుర్తించాలి. పార్టీలకు అతీతంగా ఈ సమిష్టి నిబద్ధత, తెల్లపాడు, ధులమారుపల్లి, తంబలపల్లి మరియు రామాపురంలోని రైతులకు నీటి సదుపాయం మరియు వ్యవసాయ వృద్ధిని నిర్ధారించాలనే ఉమ్మడి దార్శనికతను ప్రతిబింబిస్తుంది. ఏ రాజకీయ పార్టీ నాయకులను నిందించడానికి ఇక్కడ లేను, ఎందుకంటే ఈ ప్రాజెక్ట్ అన్ని పార్టీల నాయకుల సమిష్టి కృషి ద్వారా మాత్రమే వాస్తవమైంది. అదే సమయంలో, తెల్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన తక్షణ ప్రతిస్పందన మరియు నిరంతర అనుసరణ కోసం మాజీ ఎమ్మెల్యే శ్రీమతి



విజయమ్మ మరియు ప్రస్తుత టిడిపి ఇంచార్జ్ రెతీష్ ధన్యవాదాలు రాజకీయ నాయకులందరూ కేవలం శ్రద్ధ కోసం ప్రతికూల వార్తలను వ్యాప్తి చేయవద్దని నేను హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను. బదులుగా, బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి నిజంగా దోహదపడే నిర్మాణాత్మక ఆలోచనలు మరియు చొరవలను పంచుకోవడంపై మన శక్తిని కేంద్రీకరిస్తాము ఇటీవలి కాలంలో, బద్వేల్ అభివృద్ధికి రెతీష్ చూపిన అచంచలమైన నిబద్ధతను మనమందరం చూశాము, ప్రజలకు నిజమైన పురోగతి మరియు ప్రయోజనాలను నిర్ధారించడానికి ఆయన బహుళ రంగాలలో అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. రైతులకు అసాధారణ మద్దతు ఇచ్చినందుకు రెతీష్ మాజీ విజయమ్మకు ప్రజలు రైతులు ధన్యవాదాలు. తెలిపారు

## ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తొండంనాటి ప్రశాంత్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 10వ రాష్ట్ర మహాసభలు విజయవాడ కేంద్రం గా ఏపీ ఎన్జీవో హోంలో మూడు రోజులు పాటు జరిగిన నేపథ్యంలో 12,13, 14 తేదీలలో మొదటి రోజు విద్యార్థుల ప్రదర్శన బహిరంగ సభ, రెండవ రోజు ప్రతినిధుల సభ, మూడవరోజు నూతన కార్యవర్గం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. మూడవరోజు నూతన కార్యవర్గం సమావేశంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ - ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గం పుల్లంపేట మండలం. అనంతసముద్రం గ్రామానికి చెందిన తొండంనాటి ప్రశాంత్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ, జాతీయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు ప్రశాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించిన వెనుతుర్ల రవిశంకర్ రెడ్డి కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘంలో నిస్వార్థంగా, ఎక్కడ నాపై ఆరోపణలు లేకుండా విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, విభజన హామీలు సాధన కోసం. అనేక పోరాటాలు చేశానని ఈ తొమ్మిది సంవత్సరాలు కాలంలో రవి శంకర్ రెడ్డి గారి అండదండలతో ఈరోజు ఈ స్థాయికి రావడం చాలా సంతోషం అన్నారు.

## లింగాల సచివాలయాల్లో సమయపాలన లోపం




**లింగాల, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు సచివాలయాల్లో సిబ్బంది ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కోమన్నోతల సచివాలయంలో సాయంత్రం నాలుగు గంటలు కాకముందే తాళం వేసి వెళ్లిపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపింది.మండలం లోని మిగతా కొన్ని సచివాలయాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా పనులు చేసుకోలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఏపీఐడిసి రాష్ట్ర డైరెక్టర్ బాధ్యతలు చేపట్టిన పందిటి మల్హోత్ర



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా మైదుకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ పందిటి మల్హోత్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఎండీ రఘునాథ్ సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ దేగల ప్రభాకర్ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి విభాగం అధికారులు మల్హోత్ర అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పందిటి మల్హోత్ర జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.